


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఆదివారం 25 జనవరి 2026

వైఎస్ఆర్ కడప మరియు అన్నమయ్య జిల్లా

పేజీలు - 08


## పరిశుభ్రత దైవత్వం

# స్వచ్ఛత ప్రతి పౌరుడి బాధ్యత

**స్వర్ణాంధ్ర - స్వచ్ఛ రథాలను ప్రారంభించిన చమర్తి జగన్ మోహన్ రాజు, కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**




**రాజంపేట, మేజర్‌న్యూస్:** స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని రాజంపేట తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. శనివారం నాడు రాజంపేట కూచివారి పల్లె గ్రామంలో పర్యటిస్తూ,గౌరవ కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తో కలిసి స్వచ్ఛ రథాలను నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ముఖ్యమంత్రి చంద్రబాబు వినూత్న రీతిలో పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని,అందులో భాగంగానే స్వచ్ఛ రథం పేరుతో ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసామన్నారు. అంతేకాకుండా స్వచ్ఛ రథం వాహనాల ద్వారా పాత ప్లాస్టిక్ డబ్బాలు,ప్లాస్టిక్ కవర్లు,అదేవిధంగా ఐరన్ స్టీల్ వంటి 29 రకాల వస్తువులను ప్రజలనుంచి సేకరించి,వాటికి బదులుగా ప్రజానీకానికి ఉపయోగకరంగా ..మిగతా 2పేజీలో

## కమనీయం

# తిరుమలేశుని కళ్యాణం



కడప రూరల్ మేజర్‌న్యూస్: తిరుమల తొలి గడప దేవుని కడప శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా వేద పండితులు మంత్రోత్సవాలతో నిర్వహించారు. స్వామివారి కల్యాణాన్ని భక్తులు తిలకించి తరించారు. స్వామివారి కల్యాణోత్సవ వేడుకలో కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి పాల్గొని, కళ్యాణ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామిని దర్శించి, కళ్యాణోత్సవానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు స్వయంగా ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వామివారి కల్యాణాన్ని వీక్షించడం ..మిగతా 2పేజీలో

## అరటి కూలీల

# ఆకలి కేకలు

**పది రోజులుగా పని లేక కూలీలు ఇబ్బందులు**



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మండల పరిధిలోని పులివెందుల నియోజక వర్గంలోని అరటి కూలీల ఆకలి మంటల తో అల్లాడిపోతున్నారు నియోజకవర్గ నుండి పలు గ్రామాల నుంచి అరటి తోటలకు అరటికాయలు పనుల విషయమై లోడింగ్ చేసే కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. శనివారం. పులివెందుల నియోజవర్గ వ్యాప్తంగా ఉన్న గ్రామాలలో ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి కూలీలు చేసుకుంటూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుజరాత్ మద్యప్రదేశ్, పశ్చిమబెంగాల్ ఇతర రాష్ట్రాల నుంచి సుమారు 2000 మంది దాకా కూలీలు పులివెందుల ప్రాంతానికి వచ్చి అరటికాయల లోడింగ్‌కు ఎలక్ట్రికల్ పెయింటింగ్ పనులు చేస్తూ తమ పొట్ట కొడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హిందీ హమాలీలు కూడా వారికి 800 రూపాయలు ఇస్తూ తెలుగు వారికి పొట్ట కొట్టుతున్నారని వారు వాపోతున్నారు. సాధారణంగా రోజు కూలి 1000 రూపాయలు ఉంటే. హిందీ హమాలీలు మాత్రం ఇతర రాష్ట్ర కూలీలకు 800 రూపాయలు ఇస్తూ తెలుగువారి పొట్ట కొట్టుతున్నారని వారు ఆందోళన చెందుతున్నారు. ..మిగతా 2పేజీలో

## జిల్లా పరిశ్రమలు ఎగుమతుల

# ప్రోత్సాహక కమిటీ సమావేశం

**1059 నూతన పరిశ్రమలకు అనుమతులు**

**అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వెల్లడి**



**మదనపల్లె, మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ కాన్ఫిరెన్స్ హాల్ నందు జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధ్యక్షతన జరిగింది. శనివారం జరిగిన ఈ సమావేశంలో సింగిల్ డెస్క్ విధానం క్రింద గడచిన 53 రోజుల కాలంలో అందిన ధరఖాస్తుల పరిష్కారం, చిన్న,మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహనికి వివిధ రాయితీల మంజూరు అంశాలపై సమీక్షించి ఆదేశాలు జారీచేశారు. సింగిల్ డెస్క్ విధానం క్రింద జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తల నుండి అందిన దరఖాస్తులకు త్వరితగతిన అనుమతులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో గడచిన 53 రోజుల కాలంలో వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతులు రెన్యూవల్ కోరుతూ మొత్తం 1278 దరఖాస్తులు అందగా, సింగిల్ డెస్క్ విధానంలో ఆయా శాఖల ద్వారా 1059 పరిశ్రమలకు అనుమతులు రెన్యూవల్ మంజూరు చేశారని,219 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయన్నారు. పరిశీలనలో ఉన్న దరఖాస్తులు అన్నింటిని నిర్దిష్ట గడువులోపు తగిన పరిష్కారం చూపాలని పర్యావరణ పరిరక్షణ,ఫ్యాక్టరీశాఖల,గ్రౌండ్ వాటర్ మరియు లీగల్ మెట్రోలోజి అధికారులను ఆదేశించారు. చిన్న,మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహం కొరకు పెట్టుబడి రాయితీ క్రింద జిల్లాలో ఉత్పాదన, సేవా రంగాల్లోని 6 యూనిట్లకు మొత్తం 124.15 లక్షల విలువైన రాయితీలు మంజూరును కమిటీ ఆమోదం తెలియజేసింది. పియంఈజిపి పెండింగ్ దరఖాస్తులను సంబందించిన బ్యాంకులు త్వరితగతిన మంజూరు చేయమని అదేశించారు. సెక్టార్ వారిగా 5 ఇండస్ట్రియల్ అసోసియేషన్లని జిఒ మేరకు డిఐఈపిసి సభ్యులుగా చేర్చామని ఆదేశించారు. తదుపరి సమావేశం ఈ నెల 29వ తేది జరపాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ కె.కృష్ణకిశోర్ తోపాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ పరిశ్రమల అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతే దైవత్వం - స్వచ్ఛత ప్రతి పౌరుడి బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)





ఉండే కొబ్బరి నూనె,గోధుమ పిండి,సర్ఫ్,పలు రకాల నిత్యావసర వస్తువులను అందజేస్తామని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్‌తో కలిసి చెత్త నుండి ఎరువులు తయారు చేసే కేంద్రాలను చమర్తి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట సబ్ కలెక్టర్ భావన, జెడ్పి సీఈఓ ఓబులమ్మ,మార్కెట్ కమిటీ చైర్మన్,సొసైటీ చైర్మన్,రాజంపేట ఎంఎ ీ డీవో, మరియు ఇతర మండల స్థాయి అధికారులు గ్రామ సర్పంచ్,ఎంపీటీసీ మరియు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అరటి కూలీల ఆకలి కేకలు

(మొదటి పేజీ తరువాయి)

ఇలా అయితే మా కుటుంబాలను ఎలా పోషించుకోవాలని వారు గత పది రోజులుగా పులివెందుల నియోజవర్గం పులివెందుల మండల పరిధిలోని ప్రాంతాలలోని కూలీలకు పనులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు అంటున్నారు. ఇతర రాష్ట్రాల వారికే కూలి పనులు ఇస్తే మా కుటుంబాలను ఎలా పోషించుకోవాలి మా పిల్లలను ఎలా చదివించుకోవాలని పులివెందుల ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు ఇప్పటికైనా ఈ ప్రాంత ప్రజలు రైతులు తెలుగు వారికే కూలి పనులు ఇచ్చే విధంగా ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# జాతీయ రోడ్డు భద్రతా మాస అవగాహన కార్యక్రమంలో సింపోజియం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: జాతీయ రోడ్డు భద్రతా మాస అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని ఆర్ అండ్ బి కార్యాలయంలో రవాణా, ఆర్ అండ్ బి అధికారులు, స్థానిక కళాశాల ఇంజనీరింగ్ ప్రొఫెసర్లతో ఒక సింపోజియం నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతా ఆడిట్ కు సంబంధించిన సమస్యలు మరియు బ్లాక్ స్పాట్ ప్రాంతాలకు సంబంధించి ప్రదానంగా చర్చించారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్ అండ్ బి) వై. నాగేశ్వర్ రెడ్డి, ప్రొద్దుటూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ సంస్థ ప్రిన్సిపాల్ పి. గురుమూర్తి రెడ్డి, డిఇఇ (ఆర్ అండ్ బి) లక్ష్మీ నరసింహులు, డిఇఇ (ఆర్ అండ్ బి) జె. శివ కుమార్, డిఇఇ (ఆర్ అండ్ బి) పి. వెంకట రమణయ్య, ఎఇఇ (ఆర్ అండ్ బి) పి. సరోజిని దీక్షిత్ మరియు ప్రొద్దుటూరు ఆర్ టిఒ, ఎంవిఐ నారాయణ నాయక్ పాల్గొన్నారు.

# కమనీయం తిరుమలేశుని కళ్యాణం

(మొదటి పేజీ తరువాయి)



భక్తులందరికీ అదృష్టమని, నియోజకవర్గ ప్రజలపై స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని స్వామిని ప్రార్థించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఖాజీపేట మండలంలో పశు ఆరోగ్య శిబిరాలు



**ఖాజీపేట మేజర్‌న్యూస్:** ఖాజీపేట మండలం త్రిపురవరం, అప్పనపల్లి రైతు సేవా కేంద్రాల పరిధిలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అప్పనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బోసిరెడ్డిపల్లి గ్రామం మరియు త్రిపురవరం గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ఈ శిబిరాల్లో మొత్తం గర్భకోశ వ్యాధి కేసులు 48, సాధారణ వ్యాధి కేసులు 93, చూడు నిర్ధారణ కేసులు 43 నమోదు అయ్యాయి. 410 మేకలకు, 1919 గొర్రెలకు ముందస్తు నివారణ మందులు తాగించగా, 8 గేదెలకు ఎద సూది వేశారు. మండల పశు వైద్య అధికారి డాక్టర్ ఎం. లక్ష్మయ్య మాట్లాడుతూ, జనవరి 14 నుండి మార్చి 30 వరకు పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు మరియు జిల్లా సంయుక్త సంచాలకుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. వీధి కుక్కలు, అడవి జంతువులను హింసించకూడదని, వాటిని సంరక్షించి ఆహారం అందించాలని తెలిపారు. విష జంతువులు లేదా అడవి జంతువులకు హాని కలిగిస్తే అది చట్టరీత్యా నేరమని, కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. లేగదూడల సంరక్షణ, పాలపోషణ, రోగనిరోధక టీకాలు తప్పనిసరిగా వేయాలని, పాలు ఇచ్చే పశువులకు పుష్టికరమైన మేత, పచ్చిమేత అందించాలని సూచించారు. దీర్ఘకాలంగా ఎదకురాని పశువులకు సమయానికి పశు వైద్యం అందిస్తే పాల ఉత్పత్తి పెరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో చలపతి (జిల్లా పశు వైద్య అధికారి), పెంచలయ్య (పశు సంవర్ధక సహాయకుడు), గంగయ్య (పశు సహాయకుడు), శ్రీనివాసులు (పశు ఆరోగ్య సహాయకుడు), అమ్జాద్ అలీ (పశు ఆరోగ్య సహాయకుడు), యుగంధర్ రెడ్డి (పశు ఆరోగ్య సహాయకుడు), రవికుమార్ (పశు ఆరోగ్య సహాయకుడు), మనోజ్ (పశు ఆరోగ్య సహాయకుడు), మండల పశు వైద్య అధికారి డాక్టర్ ఎం. లక్ష్మయ్య పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వ్యర్థాలు ఇచ్చి నిత్యావసరాలు పొందండి

### స్వచ్ఛ రథం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్వచ్ఛ రథానికి ప్లాస్టిక్ వ్యర్థాలు ఇచ్చి నిత్యావసరాలు పొందాలని ప్రొద్దుటూరు ప్రజలకు ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డి సూచించారు. శనివారం మండలంలోని గోపవరం గ్రామ పంచాయతీ పరిధిలోని యానాది కాలనీలో స్వచ్ఛ రథాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సరికొత్త కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. తన రాజకీయ ప్రస్థానంలో నియోజకవర్గంలోని 20 గ్రామాల్లో కొత్త కాలనీలు నిర్మించానని, ప్రస్తుతం ఈ యానాది కాలనీ కూడా ఆనాడు తాను ప్రభుత్వ గృహాలు మంజూరు చేయించినవే అని వివరించారు. ప్రజలు తమ ఇళ్లలోని పొడి చెత్తను సేకరించి ఈ స్వచ్ఛ రథాలకు అందజేస్తే, దానికి బదులుగా ప్రభుత్వం నిత్యావసర సరుకులను అందిస్తుందని తెలిపారు. చెత్త నేరుగా డంపింగ్ యార్డుకు వెళ్లకుండా, రీ-సైక్లింగ్ ప్రక్రియకు వెళ్లడం ద్వారా పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళలు ఈ విషయంలో అవగాహన పెంచుకొని పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ టిడిపి పట్టణాధ్యక్షులు ఈ.వి. సుధాకర్ రెడ్డి, టిడిపి నాయకులు పొట్టు లక్ష్మిరెడ్డి, బచ్చల ప్రతాప్, ఆవుల రాజేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ పద్ధతులపై ఒక్కరోజు వర్క్ షాప్

### అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ టి. శ్రీనివాస్




వైవియూ పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ : యోగి వేమన విశ్వవిద్యాలయం బయో టెక్నాలజీ విభాగం పీఎం. ఉష సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులపై ఒక రోజు వర్క్ షాప్ ను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి యోగివేమన యూనివర్సిటీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. గౌరవనీయ వైవియు వైస్ ఛాన్సలర్ బెల్లంకొండ రాజశేఖర్ చెఫ్ అతిథిగా హాజరయ్యారు. వ్యవసాయం ఒక వృత్తిగా ఎలా ఉపయోగపడుతుందో తెలిపారు. వ్యవసాయం చాలా ముఖ్యమైనదని తిరిగి పాత పద్ధతులు ఆచరింపబడుతున్నాయని, ప్రజలు సాంప్రదాయ ఆహార పద్ధతులను, ఆహార ధాన్యాల వినియోగం వెళ్ళుతున్నారని తెలిపారు. ఇది యువతరం విద్యార్థులలో భారతీయ జ్ఞాన వ్యవస్థ వ్యాప్తిని నొక్కి చెబుతుందని సైన్స్ డీన్ ఫ్యాకల్టీ ప్రొఫెసర్ మాట్లాడుతూ వ్యవసాయం సేంద్రియ ఉత్పత్తులను పెంచడం యొక్క అవసరాన్ని నొక్కి చెప్పారు.. అలాగే మంత్ర సేంద్రీయ స్వచ్ఛత ప్రయోగ మరియు హిత పొలాల వ్యవస్థాపకుడు శీలం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో పునరుత్పత్తి వ్యవసాయం గురించి మాటాడారు. నేల ఆరోగ్యం యొక్క సమస్యలు వాటి ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. ముఖ్యంగా నేల సేంద్రీయ కార్బన్ గురించి స్థిరత్వానికి దారి తీసే మంచి ఆరోగ్యకరమైన మంచి వ్యవసాయ పద్ధతుల ను ఉపయోగించడం ద్వారా నేలను ఎలా పునరుత్పత్తి చేయాలో , అలాగే ఆహార భద్రత మరియు,భూమి పర్యావరణ పునరుద్ధరణ సూత్రాలను వివరించారు.. ఈ కార్యక్రమంలో అనుబంధ కళాశాలల విద్యార్థులు అధ్యాపకులు హాజరయ్యారు.. ఈ వర్క్ షాప్‌కు ప్రొఫెసర్ చంద్రమతి, శంకర్, ప్రొఫెసర్ సురేంద్ర నాథ్ రెడ్డి, ప్రొఫెసర్ శంకర్‌లు హాజరయ్యారు.

# ఏపీ అభివృద్ధిలో మంత్రి నారా లోకేష్ కృషి అమోఘం

### - టిడిపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ ప్రశంసలు



కురబలకోట,మేజర్ న్యూస్ : ఏపీ అభివృద్ధికి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కృషి అమోఘమని అన్నమయ్య జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ పేర్కొన్నారు.మంత్రి లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలను కురబలకోట మండలం,అంగళ్లు ఎన్టీఆర్ కూడలిలో పి.సురేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ ఐటీ,విద్యాశాఖ మంత్రిగా రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుకు నడిపిస్తున్నారన్నారు.పారిశ్రామిక రంగాన్ని తనదైన శైలిలో అభివృద్ధి చేస్తూ,తద్వారా సీఎం చంద్రబాబునాయుడుకి చేదోడు,వాదోడుగా నిలుస్తున్నారని కొనియాడారు.అదేవిధంగా మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తూ ప్రజాసమస్యలను నేరుగా తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు.నిరంతరం రాష్ట్ర అభివృద్ధి,ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న నారా లోకేష్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.అనంతరం కురబలకోట పాఠశాలలో చెవిటి మరియు మూగపిల్లలకు బ్రెడ్డు,పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వెలుగు సంస్థలో ఉచిత వైద్యశిబిరం



మదనపల్లె,మేజర్ న్యూస్ : అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థ నందు శనివారం బొమ్మనచెరువు పి.హెచ్.సి ఆధ్వర్యంలో వైద్యబృందం విచ్చేసి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.వెలుగు సెక్రటరీ ఎం.ఉదయమోహన్ రెడ్డి,డాక్టర్ దివ్య,వారి బృందాన్ని సాదరంగా ఆహ్వానించగా వృద్దులు,చిన్నారులు స్వాగతం పలికారు.ఎంపిహెచ్ఎస్ సూపర్ వైజర్ శ్రీనివాసులు,ఎంపీహెచ్ ఈఒ శ్రీనివాసులు,మాఫ్స్ ఫిమేల్ పార్వతమ్మ,పిహెచ్ఎన్ విజయ కుమారి,లాబ్ టెక్నీషియన్ షహీదా,సిహెచ్ఓలు శ్రావణి, అనూషా, భాగ్యలక్ష్మి, ఏఎన్ఎం కనకమ్మ,ఆశా వర్కర్లు రెడ్డి కుమారి,నిస్సి గ్రేసీలు ఈ వైద్య శిబిరంలో హాజరయ్యారు.డాక్టర్ దివ్య వారి బృదం అందరూ కలసి వృద్దులకు,వెలుగు సిబ్బందికి రక్త పరీక్షలు నిర్వహించి షుగర్,బీపీలను పరీక్షలు చేసి,వైద్య సలహాలను అందించారు.వెలుగు సంస్థలో వైద్య శిబిరం నిర్వహించి నందుకు చాలా ఆనందంగా ఉందని బొమ్మనచెరువు వైద్యబృందం హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి,వార్డెన్ స్వీటీ,సోషల్ వర్కర్ గీత,ఏఎన్ఎం గీతాంజలి,వృద్దులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం



పుల్లంపేట: పుల్లంపేట మండలంలోని కస్తూరిబా హైస్కూల్‌లో జాతీయ బాలికా దినోత్సవం మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాట్లాడిన సూపర్వైజర్ జయలక్ష్మి బాలికలు శ్రద్ధగా చదువుకుని సమాజంలో గొప్ప స్థానాన్ని పొందాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఆడపిల్లలపై ఉన్న చిన్నచూపు తగ్గాలని, జీవితంలో ఎదురయ్యే ఎన్ని అడ్డంకులను ఎదుర్కొని పోరాడే సామర్థ్యాన్ని బాలికలు అలవర్చుకోవాలని వారికిసూచించారు.అలాగే ఈకార్యక్రమంలో సూపర్వైజర్ పార్వతి దేవి బాలికల భద్రతకు సంబంధించి కీలకమైన సూచనలు ఇచ్చారు బాలికలను ఉద్దేశించి మీ పట్ల ఇతరులు ఏ విధంగా వ్యవహరిస్తున్నారో తెలుసుకోవడానికి ‘గుడ్ టచ్’ మరియు ‘బ్యాడ్ టచ్’ గురించి వివరించారు. బాలికలు తమను తాము రక్షించుకునే మార్గాల పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం అంగన్వాడీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# నిరుపేదల ఆకలి తీరుస్తున్న అన్నా క్యాంటీన్లు

### - ఐదు రూపాయలకే నాణ్యమైన టిఫిన్,భోజనం - టీడీపీ పట్టణ అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ హర్షం



మదనపల్లె : మదనపల్లి పట్టణం 22వ వార్డు సంతగేటు వద్ద గల అన్నా క్యాంటీన్ ని శనివారం టీడీపీ మదనపల్లి టౌన్ అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ తేజ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం 5 రూపాయలకు పేదలకి నాణ్యతతో కూడిన రుచికరమైన ఆహారం అందించడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే సాధ్యమన్నారు.రాబోవు రోజులలో కూటమి ప్రభుత్వం మరికొన్ని అన్నా క్యాంటిన్లను ప్రవశ పెట్టబోతున్నట్లు ఆయన స్పష్టం చేశారు.గత వైస్సార్సీపీ ప్రభుత్వం అన్నా క్యాంటిన్లు ద్వారా ఎలాంటి ఆదాయం లేదని మూసివేయడం జరిగిందని ఆరోపించారు.2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నారా చంద్రబాబు నాయుడు అన్నాక్యాంటీన్లు తెరిచి పేదలకు,రైతులకు,చిన్న వ్యాపారస్తులకి,విద్యార్థుకు రోజుకి 3 పూటలా ఆహారం పెడుతున్నారని,దీనిపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి,పట్టణ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు,రేగడ ప్రసాద్ రాయల్,సాకే కిట్టన్న,ప్రభాకర్,ముద్దుకృష్ణ,రెడ్డి శేఖర్,ప్రణయ్ రాయల్,కళిశం ప్రకాష్ నాయుడు, శ్రీరాములు, నాగరత్న, గగన్, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కలకడలో మూడవ రోజు విలేజ్ ఇమ్మర్షన్ శిక్షణ ప్రోగ్రాం




కలకడ మేజర్ న్యూస్ : గౌరవ పంచాయతీ రాజ్ కమిషనర్ ఆదేశాలు, గౌరవ జిల్లా కలెక్టర్ సూచనల మేరకు కలకడ మండలంలోని కలకడ గ్రామపంచాయతీ చెత్త నుండి సంపద తయారీ కేంద్రం (SWPC) నందు ఈరోజు విలేజ్ ఇమ్మర్షన్ కార్యక్రమంలో భాగంగా మూడో రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డివిజనల్ డెవలప్మెంట్ అధికారి మరియు జిల్లా GSWS ఆఫీసర్ శ్రీ లక్ష్మీపతి ముఖ్య అతిథిగా హాజరవడం జరిగింది. 3 రోజుల శిక్షణ ను ఉద్దేశించి విచ్చేసిన శిక్షణార్థులందరికీ (డిప్యూటీ ఎంపీడీవోలు మరియు పిడిఓ లకు) గ్రామాన్ని చూడ చక్కని గ్రామంగా తీర్చిదిద్దడం కోసం సూచనలు మరియు సలహాలు ఇవ్వడం జరిగింది . ఇక్కడ జరిగే అన్ని కార్యక్రమాలను సూక్ష్మంగా పరిశీలించి అన్ని గ్రామాలలో SWPC ల యందు పచ్చదనం పెంచాలని, వర్మీ కంపోస్ట్ తయారు చేసి లోకల్ గా ఉన్న రైతులతో ఒప్పందం చేసుకోవాలని, గ్రామాలలో అపరిశుభ్రంగా రోడ్డులో ఉన్న చెత్త దిబ్బల ఉన్న రైతులందరితో అవగాహన ఒప్పందం చేసుకొని పేడను ాభ్రొజ కి తరలించి అక్కడ వర్మి తయారుచేసి రైతులకు వర్మీ గానీ లేదా నగదు రూపంలో డబ్బులు చెల్లించాలని తెలియజేయడం జరిగింది. దీనిని పూర్తిస్థాయిలో అమలు చేయాలని తెలియజేయడం జరిగింది. అలాగే ప్రతి గ్రామ పంచాయతీ కి ట్రైనింగ్ పూర్తి ఐన వెంటనే కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. మరియు తదుపరి నెల నుండి పబ్లిక్ ఇచ్చే IVRS ప్రతిస్పందన లో ఏ ఒక్క గ్రామ పంచాయతీ 70% తగ్గకుండా చూడాలని కోరడమైనది. ఈ కార్యక్రమము నందు కలకడ ఎంపీడీవో భాను ప్రసాద్ డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు అలాగే డిప్యూటీ ఎంపీడీవో (GSWS) చక్రపాణి ,సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి శైలజ, రిసోర్స్ పర్సన్లు రామ్మూర్తి, రాజు, ఖీజ మధు మరియు అలాగే శిక్షణకు విచ్చేసినటువంటి 19 మండలాల డిప్యూటీ ఎంపీడీవోలు మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

# గణతంత్ర దినోత్సవ వేడుకలను విధిగా అంబేడ్కర్ చిత్రపటంతో నిర్వహించాలి



కలకడ మేజర్ న్యూస్: రాజ్యాంగ అమలు దినోత్సవాన్నే గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటారని ఆ వేడుకలను రాజ్యాంగ నిర్మాత,రూపకర్త డా.బి.ఆర్.అంబేడ్కర్ చిత్ర పటంతో విధిగా నిర్వహించాలని మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున ఆధ్వర్యంలో నేడు మాలమహానాడు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రచనకు 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల సమయం పట్టింది తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా రాజ్యాంగ రచన చేసిన మహానుభావులు డా.బి.ఆర్. అంబేడ్కర్ గారిని గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఎందుకు విస్మరిస్తున్నారా అనేది అర్థం కావడం లేదని అగ్రహించారు చదువురాని వారో లేక సమాజం పట్ల అవగాహన లేని వారో చేస్తే ఇలా చేస్తే సరేలా అని వదిలేయవచ్చు కానీ గతంలో పీలేరులో ఎన్నో ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాల, కాలేజీలలో, మరియు కార్యాలయాలలో కొందరు అధికారులు ఒక బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న వారే ఇలా చేయటం నిజంగా దుర్మార్గం ఇది ముమ్మాటికి ఆయనను అవమానించటమే గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి చిత్ర పటం తప్పనిసరిగా పెట్టి ఆ మహానుభావుడు దేశం కోసం చేసిన కర్తవ్యాన్ని,త్యాగాన్ని,సేవలను ప్రజలకు,విద్యార్థులకు తెలియచేయమని ప్రభుత్వాలు ఉత్తర్వులు ఇస్తున్నప్పటికీ అధికారులు ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించటం సిగ్గు చేటని ఆవేదన వ్యక్తం చేశారు ఈ జనవరి 26న జరిగే 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను దృష్టిలో ఉంచుకోని ఇకనైనా ప్రభుత్వ, ప్రైవేట్,కార్యాలయాలలో మరియు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో, కాలేజీలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను అంబేడ్కర్ చిత్ర పటంతో విధిగా నిర్వహించాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో ప్రజా సేవా సంఘం నాయకులు మచ్చా రెడ్డెయ్య, మాలమహానాడు మండలం ప్రధాన కార్యదర్శి జెట్టి రాజశేఖర్, కార్యవర్గ సభ్యులు జెట్టి శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బాలిక దినోత్సవం సందర్బంగా ర్యాలీ



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: పట్టణంలోని టిబి రోడ్డు 2 అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలోని శాస్త్రి నగర్ లో శనివారం జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఉద్దేశించి మాజీ శాసనమండలి సభ్యుడు డాక్టర్ బచ్చల పుల్లయ్య మాట్లాడుతూ ఆడపిల్లను పుట్టనిద్దాం, ఎదగనిద్దాం, బ్రతకనిద్దాం, రక్షిద్దాం, ఆడపిల్ల దేశానికి గర్వకారణమని తెలియజేశారు. వైద్యాధికారి మధు కుమార్ మాట్లాడుతూ ఆడపిల్ల చదివించడం వలన సాంఘికంగా సమాజంగా కుటుంబానికి ఎంతో ఉపయోగపడతారని తెలిపారు. కమ్యూనిటీ ఆర్గనైజర్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆడపిల్ల ఇంటికి దీపం, ఆడపిల్లలను మగపిల్లలతో సమానంగా చదివించాలన్నారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శోభారాణి మాట్లాడుతూ సృష్టికి మూలము ఆడబిడ్డ, స్కానింగ్ లో ఆడపిల్ల అని, తెలిసి ఎవరైనా అబార్షన్ చేస్తే అబార్షన్ చేసిన డాక్టర్స్ కు, చేయించుకున్న వారికి చేయించుకోమని, బలవంతం చేసిన వారికి, ఐదు సంవత్సరాల నుండి పది సంవత్సరాల వరకు జైలు శిక్ష,ఐదువేల నుండి పది 50 వేల వరకు చేరినామా విధిస్తారని వివరించారు. ఈ కార్యక్రమం లో హెల్త్ సెక్రటరీ ఉదయలక్ష్మి, అంగన్వాడీ వర్కర్స్, ఆశాలు పాల్గొన్నారు.

## చెన్నూరులో ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** చెన్నూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ సునంద మాట్లాడుతూ బాలికల హక్కులు, భద్రత,రక్షణ చట్టాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. బాలికలు చదువుతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుని అన్ని రంగాల్లో ముందుకు సాగాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు,ఆయాలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## నేడు ఓం శాంతి భవన్ లో ఉచిత వైద్య శిబిరం

**కడప టౌన్, మేజర్‌న్యూస్:** ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం, కడప ఓం శాంతి నగర్ సేవా కేంద్రం నందు ఈనెల 25 వ తేదీన శ్రీ శ్రీనివాస హాస్పిటల్ ఆధ్వర్యంలో "ఉచిత మెగా వైద్య శిబిరం" నిర్వహిస్తున్నట్లు ఆంధ్ర, కర్ణాటక సబ్‌జోన్ అదనపు ఇంచార్జ్ రాజయోగిని గీత దీదీ తెలిపారు. ఈ శిబిరం ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. శిబిరంలో బి. పి. షుగర్,ఈసీజీ తదితర వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తారన్నారు. గుండె, కిడ్నీ, దీర్ఘకాలిక వ్యాధులున్న వారికి ఉచితంగా ఓ.పి. చూడబడుతుందన్నారు. అవసరమైన వారికి మందులు ఉచితంగా ఇవ్వబడతాయన్నారు. ప్రముఖ కిడ్నీ వ్యాధుల నిపుణులు డాక్టర్ బైన శ్రీనివాస రావు, ప్రముఖ గుండె వ్యాధుల నిపుణురాలు డాక్టర్ అంపాబత్తిని గౌరీలు ఈ శిబిరానికి విచ్చేసే వారిని ఉచితంగా పరీక్షించి తగు వైద్య సలహాలు,సూచనలు అందిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని కడప నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మనవి చేశారు. పేర్ల నమోదు కొరకు 08562 245600 అనే నెంబర్ ను సంప్రదించాలని ఆమె కోరారు.

## స్వచ్ఛ రథం... చెత్త రహితం

**ప్లాస్టిక్ వస్తువులు, అట్టపెట్టెలు వంటివి తీసుకుని నిత్యావసర సరుకుల పంపిణీ**

**ప్లాస్టిక్ రహిత గ్రామాలే లక్ష్యంగా అడుగులు**

**స్వచ్ఛ రథం ను ప్రారంభించిన మండల కూటమి బాధ్యులు తప్పెట్ల మధుసూదన్ రెడ్డి**



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** గ్రామపంచాయతీ ల్లో మార్పులు తీసుకొస్తూ కూటమి ప్రభుత్వం నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని మండల కూటమి సభ్యులు తప్పెట్ల మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలో పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ సంయుక్త ఆధ్వర్యంలో స్వచ్ఛ రథం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ పంచాయతీలుగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. సుపరిపాలనకు నిదర్శనం స్వచ్ఛంద స్వర్ణాంధ్ర లక్ష సాధనకు మార్గం చెత్త నుంచి సంపద సృష్టించడం అని ఇంట్లో ఉన్న వ్యర్థాలు ఇస్తే ఉపయోగపడే వస్తువులు ఇస్తున్న స్వచ్ఛ రథం ప్రగతి పథంలో పయనిస్తోందన్నారు. స్వచ్ఛ రథం పేరుతో ఏర్పాటు చేసిన వాహనాల ద్వారా ప్లాస్టిక్? వస్తువులు సహా ఐరన్?, అట్టపెట్టెలు ఇతర పనికిరాని వస్తువులను తీసుకుని దానికి బదులుగా నిత్యావసర సరుకుల ను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణయ్య, గ్రామ సర్పంచ్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగరాజు,వెలుగు మహిళ ఉపాధి సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన మాఘ మాసం పూజా కార్యక్రమం





**బద్వేల్, మేజర్‌న్యూస్:** బద్వేల్ నియోజకవర్గం వల్లేరవారి పల్లె గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు మాఘ మాసం ప్రారంభంతో వైభవంగా హోమం పూజా కార్యక్రమాలు, పలు పుణ్యక్షేత్రాల నుంచి ప్రత్యేకంగా తెప్పించిన నదులు బావుల జలాలతో స్వామి వారికి ప్రత్యేక అబిషేకం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవారు మూలవిరాట్లకు ప్రత్యేకముగా తెప్పించిన వివిధ రకాల పుష్పాలతో అలంకరిచి భక్తులకు దర్శనం ఇచ్చారు, వీడియో కాల్ ధ్వారా జబర్దస్త్ యాక్టర్స్, పలువురు ప్రముఖులు, సినిమా యాక్టర్‌లు వీడియో కాల్ ధ్వారా దర్శించుకున్నారు తదుపరి వచ్చిన భక్తులు మాట్లాడుతూ స్వామి అమ్మ వారిని చూస్తూ ఉన్నంత సెపు చూడటానికి చాలా చూడ ముచ్చటగా ఉంటారు అన్ని అలాగే మాకు సకాలం లో మేము కోరిన కోరికలు నెరవేరుతూ ఉన్నాయి అని దీర్ఘకాళిక అనారోగ్యం సమస్యలు కూడా తొలగి పోతు ఉన్నాయి అని తెలియ జెయసారు అలాగే ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ 31/01/2026 వ తేదిన శుద్ధ శనిత్రయోదశి మాఘ మాసం సందర్భంగా స్వామి వారికి తైలాభిషేకం ఉంటుంది అని ఈ తైలాభిషేకంలో పాల్గొనటం వలన ఎలినాటి శని, అష్టమ శని, కుజ దోషం రాహు కేతు దోషాలు తొలగిపోతాయి అని అలాగే నవగ్రహాలన్నీ కూడా నవ నరసింహా స్వాముల ఆధీనంలో ఉంటాయని అలాగే ప్రతి గ్రహముకు ఒక నరసింహా స్వామి అధిపతి అందుచెత శని త్రయోదశి రోజున నరసింహా స్వామికి అభిషేకం చేసిన స్వామివారి దర్శనం చేసుకున్న సకల దోషాలు తొలగిపోయి మనసుకు ప్రశాంతత మనశ్శాంతి ఉంటుందని అలాగే స్వామి వారి సంపూర్ణ ఆశీర్వచనం పొందగలరని తెలిపారు,తదుపరి అన్నదాన కైంకర్యం నిర్వహిం చారు అన్నదాన కైంకర్యం నిర్వహించినవారు బద్వేల్ మండలం చెన్నంపల్లి గ్రామానికి చెందిన కూరాకు. రమణయ్య ధర్మపత్ని నాగమునెమ్మ వీరి కుటుంబ సభ్యులు ఈకార్యక్రమంలో పలువురు ప్రముఖులు ప్రజలు పాల్గొన్నారు.

## పిబిసి నీటి సంఘాలకు అవగాహన

**బీసీఈ వెంకటేశ్వరరావు**



**పులివెందుల మేజర్‌న్యూస్:** చివరి ఆయకట్టు వరకు నీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు పులివెందుల బ్రాంచ్ కెనాల్ ఈ వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం పి.బి.సి కార్యాలయంలో నీటి సంఘాల వారితో నీటి.సంఘాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల డివిజన్ పరిధిలో 54,947 2.0 ఎకరాలు ఆయకట్టు కింద సాగులో ఉన్నాయన్నారు. డివిజన్ వ్యాప్తంగా 32 డిస్ట్రిబ్యూటర్లకు నీటి సంఘాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఎంత ఆయకట్టు ఉంది మీరు ఎంత అందించాలి అనేదానిపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అలాగే కొత్తగా లస్కర్లు కూడా నియమించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డిఈలు వెంకటనారాయణ దివాకర్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువత ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించాలి

**తహసీల్దార్ గంగయ్య**



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** యువత ఓటు హక్కు ను స్వేచ్ఛగా వినియోగించాలని తహసీల్దార్ గంగయ్య సూచించారు. శనివారం స్నేహ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక మైదుకూరు రోడ్డులోని రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రెడ్డి, ఎన?స?స్ ఆఫీసర్ వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన 16వజాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న తహసీల్దార్ గంగయ్య మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఫాం 6ను పూర్తి చేసి ఓటును నమోదు చేయించుకోవాలని పిలుపు నిచ్చారు. అనంతరం సబ్ ట్రెజరీ ఆఫీసర్ తిరుపతి స్వామి మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటు చాల విలువైనదని సూచించారు. భారతదేశంలో అత్యధిక ఓటు శాతం యువత దేనని, కావున యువత తలచుకుంటే దేశ భవిష్యత్తు మహోన్నత్తంగా తీర్చిదిద్దగలరని వివరించారు. అనంతరం ఆరవేటి చంద్రశేఖర్ రావు "ఓటే వజ్రాయుధం" అనే గేయాన్ని ఆలపించారు. రచయిత, కవి జింకా సుబ్రమణ్యం మాట్లాడుతూ అమూలమైన ఓటుని నోటుకు అమ్ముకోకుండా, సరైన, సమర్థవంతమైన, సంస్కారవంతమైన నాయకులను ఎన్నకోవాలని సూచించారు. అనంతరం ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ అజయ్ బాబు, స్నేహ సేవా సమితి సభులు, ఉదయగిరి శివరామ్, రంగయ్య, కళాశాల సిబ్బంది వినోద్, సాయి, మహమ్మద్, నాగిరెడ్డి, విద్యార్థిని, విదార్థులు పాల్గొన్నారు.

## ఆడపిల్ల దేశానికే గర్వ కారణం

**మండల వైద్యాధికారి పి.ఓబులేసు**



**చాపాడు మేజర్‌న్యూస్:** మండలంలోని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వెదురూరు సచివాలయంలో నరహరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవం జరిగింది. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా నక్కల దిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి.ఓబులేసు మాట్లాడుతూ నరహరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని బాలికలను ఉద్దేశించి ఆడ పిల్లను పుట్టనిద్దాం,బతకనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం, ఆడ పిల్లదేశానికి గర్వ కారణం అని, ప్రతి సంవత్సరం జనవరి 24 వ తేదీన జాతీయ బాలికా దినోత్సవం జరుపుకుంటారని తెలియజేశారు. అబద్ధాలు చెప్తే ఆడ పిల్లలు పుడతారు అని అంటారని, కానీ ఎంతో పుణ్యం చేసుకుంటేనే ఆడ పిల్లలు పుడతారని, ఆడ పిల్ల అంటే మహాలక్ష్మితో సమానమన్నారు. ఆడ పిల్లల కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఆడ పిల్లల సంఖ్య క్రమంగా తగ్గిపోతుందని, ఇలాగే కొనసాగితే కొన్ని సంవత్సరాల తర్వాత చాలా సమస్యలు వస్తాయని అన్నారు. ఆడ పిల్లల కోసమే భేటీ పడావో, భేటీ బచావో కార్యక్రమం ప్రవేశ పెట్టిందన్నారు. ప్రధానోపాధ్యా యుడు నరసింహ శాస్త్రి మాట్లాడుతూ మహిళలు పురుషుల కంటే ధీటుగా పని చేస్తూ అన్ని రంగాలలో విజయాలు సాధిస్తున్నారని ఆయన తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘవయ్య, సూపర్ వైజర్ భవానీ, యం ఎల్ హెచ్ పి ఫర్హాట్ అంజుమ్, ఎఎన్‌యం లక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్త రామ సుబ్బమ్మ, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## పశుసంవర్ధక శాఖ, రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరం



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలంలో నిజిల్లెల్ల గ్రామ పంచాయతీ లోని పెద్ద భాకారాపురం గ్రామము లో పశు ఆరోగ్య శిబిరమును టీడీపీ నాయకులు మౌలాలి ప్రారంభించారు. ఈ శిబిరం కాన గూడూరు పశువైద్యాధికారి డాక్టర్ రవీంద్రారెడ్డి అద్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరంలో 11పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స, 42దూడలకు నట్టల నివారణమందులు, 53సాదారణ చికిత్స, 362 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. అలాగే పశు బీమా, లింగ నిర్ధారణ వీర్యం గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో వియల్ ఓ భగీరది, విఏ లక్ష్మి కాంత్, విహెచ్ ఏలు అరిఫ్, మహిత, సుప్రజ, హరి జీవ మిత్ర, రిలయన్స్ ఫౌండేషన్ ప్రోగ్రాం సపోర్టర్ అమీర్,పాడి రైతులు, జీవాల సంరక్షకులు పాల్గొన్నారు.

## శుభ్రత పనులను పర్యవేక్షించిన ఇర్ఫాన్ భాష



ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్: ప్రజా సమస్యలు ఎక్కడ ఉన్నా కాంగ్రెస్ పార్టీ అక్కడ ఉంటుందని మరోసారి నిరూపిస్తూ శనివారం ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష 13వ వార్డులో ప్రజల సమస్యల పరిష్కార దిశగా మునిసిపల్ కమిషనర్ తో పర్యటన నిర్వహించారు. ఈ పర్యటనలో మైదుకూరు రోడ్ సున్నం బట్టి ప్రాంతంలోని మురికి కాలువల్లో ఏర్పడిన చెత్తా చెదారాలను గుర్తించిన ఇర్ఫాన్ భాష మున్సిపల్ కమిషనర్‌కు వివరించారు. దాంతో మున్సిపల్ సిబ్బంది అక్కడి మురికి కాలువల్లో ఉన్న వ్యర్థాలను తొలగించారు. అయితే, వార్డులోని మురికి కాలువల్లో క్రమం తప్పకుండా పూడిక తీయకపోవడంపై ఇర్ఫాన్ భాష అసంతృప్తి వ్యక్తం చేశారు. వారానికి మూడు రోజులు పూడిక తీయాల్సిన క్రమంలో ఈ పనులను నిర్లక్ష్యం చేయడంపై శానిటేషన్ ఇన్స్పెక్టర్ మరియు సచివాలయ శానిటేషన్ సెక్రెటరీలను ఆయన ప్రశ్నించారు. మురికి కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోవడం వల్ల దుర్వాసనతో పాటు ప్రజలకు ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. ఇకపై ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా క్రమం తప్పకుండా శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతరం అక్కడే ఉండి మురికి కాలువల్లోని వ్యర్థాలను పూర్తిగా తొలగించే పనులను స్వయంగా పర్యవేక్షించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించబడటంతో స్థానికులు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఇర్ఫాన్ భాష మాట్లాడుతూ సమస్యల పరిష్కారమే మా ప్రథమ లక్ష్యం. ప్రతి వార్డు, ప్రతి ప్రాంతం మాకు ముఖ్యం," అని తెలిపారు.

## ఇస్కాన్ ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీ



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ఈ నెల 28వ తేదీన ఇస్కాన్ ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీ నిర్వహిస్తున్నామని ఇస్కాన్ ప్రతినిధులు నిరంజన్ గోవింద దాస్, వసుమన వెంకటేశ దాసు తెలిపారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ భారత దేశ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ లో భాగంగా శ్రీ నిత్యానంద ప్రభు లీలలు అనే అంశంపై 28వ తేదీన చిత్రలేఖనం పోటీ నిర్వహిస్తున్నామని, వయో పరిమితి లేదని వివరించారు. 100 ప్రవేశ రుసుము చెల్లించి స్వంతంగా రూపొందించిన ఒరిజినల్ ఆర్ట్ మాత్రమే సమర్పించాలని, ఆర్ట్ పాటు శ్రీ నిత్యానంద ప్రభు మరియు ఆయన లీలలపై కనీసం 100 పదాలు వ్రాసి 28వ తేదీ లోపు స్థానిక కొర్రపాడు రోడ్డు లోని త్రీ టౌన్ పోలీసు స్టేషను సమీపంలో ఉన్న ఇస్కాన్ మందిరంలో సమర్పించాలని సూచించారు విజేతలకు జనవరి 31న బహుమతుల ప్రదానం చేస్తామని, 1వ బహుమతి -- 10,000/-, 2వ బహుమతి -- 5,000/-, 3వ బహుమతి -- 2,500 తో పాటు పాల్గొన్న వారందరికీ ఉచిత గీతా తరగతులు నిర్వహిస్తామని వివరించారు. ఉత్తమ ఆర్టు ఇస్కాన్ ప్రొద్దుటూరు ఆర్ట్ గ్యాలరీలో శాశ్వతంగా ప్రదర్శించబడతాయని తెలిపారు. మరిన్ని వివరాలు, ఆన్లైన్ చెల్లింపుల కోసం 9542863866 ను సంప్రదించాలని సూచించారు.

## కురిమిల్ల ప్రసాద్ బాబుకు నివాళులర్పించిన ఎమ్మెల్యే మాధవి



కడప రూరల్ మేజర్ న్యూస్ మేజర్ న్యూస్ : నగరంలోని శంకరాపురానికి చెందిన కురిమిల్ల ప్రసాద్ బాబు మరణించిన వార్త వినడం అత్యంత బాధాకరం. ఈ విషయం తెలిసిన వెంటనే ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డప్పగారి మాధవి శనివారం వారి నివాసానికి వెళ్లి, భౌతికదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## రాయచోటిని ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలి

### సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



రామాపురం మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లి కు తరలి వెళ్లడంతో నిరసిస్తూ, రాయచోటి ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని కోరుతూ శనివారం రాయచోటి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డిసిసి చీఫ్ సెక్రటరీ అమీర్ భాష, డిసిసి అధికార ప్రతినిధి ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు బాబా సర్దార్ లు పదివేల సంతకాల సేకరణ అనే భారీ ప్రజా ఉద్యమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న రాయచోటి నియోజకవర్గం మరో 20 సంవత్సరాలు అభివృద్ధికి దూరమై అంధకారంలో రాష్ట్ర ప్రభుత్వం నెట్టేసిందన్న కారణంతో ప్రజల నుంచి సంతకాలను సేకరించి, వాటిని జిల్లా కలెక్టర్, గవర్నర్?లకుసమర్పించేందుకు సిద్ధమవుతున్నామని వారు అన్నారు. రాయచోటి నియోజకవర్గ ప్రజల అభిప్రాయాలను తెలుసుకోకుండా, ప్రజల మనోభావాలుదెబ్బతింటాయన్న ఆలోచన లేకుండా కూటమి ప్రభుత్వం తీసుకున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలకు వ్యతిరేకిస్తూ సంతకాల సేకరణ కార్యక్రమాలు చేపట్టమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా నియోజకవర్గాలోని అన్నిగ్రామాలలో సంతకాల సేకరణ చేపట్టనున్నామని వారన్నారు. కాంగ్రెస్ పార్టీశ్రేణులు తోపాటు కార్మికులు, శ్రామికులు, ప్రజల అభిప్రాయాలనుసేకరించి సంతకాల రూపంలో ను రాయచోటి నియోజవర్గ ప్రజల ఆవేదన వ్యక్తపరుస్తూ జిల్లా కలెక్టర్, గవర్నర్?కు సమర్పించి రాయచోటిని ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలని ప్రజల విన్నపాలు సమర్పించి న్యాయం చేయాలనిఅభ్యర్థిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు డిసిసి మైనారిటీ సెక్రెటరీ యహియాభాష, సోషల్ మీడియా చైర్మన్ నరేష్, చిన్నమండ మండల అధ్యక్షుడు షబ్బీర్, కాంగ్రెస్ నాయకులు రాజు, ఆఫీస్ జుల్లా, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మిట్స్ యూనివర్శిటీలో ఎన్.సి.సి ఎయిర్ వింగ్ విభాగం ప్రారంభం



కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె సమీపంలో గల మిట్స్ (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు 16 మంది క్యాడెట్స్ తో కూడిన ఎన్.సి.సి ఎయిర్ వింగ్ విభాగాన్ని శనివారం వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతిలోని 11 (ఎ) ఎయిర్ స్క్వాడ్రన్ (టెక్నికల్),ఎన్.సి.సి నుండి అధికారిక అనుమతి లభించిందన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు యెన్సీసీ ఎయిర్ వింగ్ ద్వారా ఎన్నో అవకాశాలు ఉన్నాయని,ఏరోస్పేస్,ఏవియానిక్స్,డ్రోన్?లు మరియు ఏవియేషన్ టెక్?లో కెరీర్?లకు బలమైన పునాది అన్నారు. విమాన ప్రాథమిక అంశాలు,ఏరోడైనమిక్స్,నావిగేషన్ మరియు వాతావరణ శాస్త్రం యొక్క ఆచరణాత్మకపై అవగాహన పెంచుకోవడం,మెకానికల్,ఈ.సి.ఈ,ఈఈఈ మరియు సి.ఎస్.ఈ (ఏ.ఐ మరియు డ్రోన్ టెక్) విద్యార్థులకు వాస్తవ - ప్రపంచ ఔచిత్యం లభిస్తుందన్నారు. సి సర్టిఫికేట్ హోల్డర్లకు రక్షణ నియామకంలో బోనస్ మార్కులు మరియు మంచి ప్రాధాన్యత ఉంటుందని,పబ్లిక్ సెక్టార్ అండర్?టేకింగ్ (పీ.ఎస్.యు)లు,ప్రభుత్వ ఉద్యోగాలు మరియు అంతకంటే ఎక్కువ వాటిలో వీరికి ఒక గుర్తింపు ఉంటుందన్నారు. ఈ ఎయిర్ వింగ్ ద్వారా విద్యార్థులకు విమానయానం మరియు ఇండియన్ ఎయిర్ ఫోర్స్?కు సంబంధించిన ప్రాథమిక శిక్షణ,క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలు,శారీరక దృఢత్వం మరియు దేశసేవ పట్ల అవగాహన పెంపొందించే అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ముఖ్యంగా రక్షణ రంగంలో సేవలందించాలని ఆశించే విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్న మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ విద్యా కార్యక్రమాలతోపాటు ఎన్.ఎస్.ఎస్,ఎన్.సి.సి మరియు నూతనంగా యెన్.సి.సి ఎయిర్ వింగ్ ప్రారంభం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి,బాధ్యతాభావం మరియు జాతీయ సేవా స్ఫూర్తిని మరింత బలపరచడానికి సహాయ,సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్,ఎన్.సి.సి ఎయిర్ వింగ్ కేర్ టేకింగ్ ఆఫీసర్ డాక్టర్ చరణ్ కూచీ పాల్గొన్నారు. మిట్స్ ఎయిర్ వింగ్ విభాగానికి ఎంపిక అయిన క్యాడెట్స్ కు యూనివర్సిటీ ఫౌండర్ మరియు ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ప్రో ఛాన్సలర్ ఎన్.ద్వారకానాథ్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల అభినందనలు తెలియజేశారు.

## పరిశుభ్రమైన కడప నగరమే లక్ష్యం

### నెల రోజుల్లో బహిరంగ మరుగుదొడ్ల నిర్మాణం

### ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి



కడప రూరల్ మేజర్ న్యూస్: 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిశుభ్రమైన, అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు సంకల్పంలో భాగంగా చేపట్టిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర 2047 పారిశుద్ధ్య కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ,కడప ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డప్పగారి మాధవి పాల్గొన్నారు. నగరంలోని 48వ డివిజన్ బిల్టప్ సమీపంలోని ASR నగర్ హోమియోపతి మెడికల్ కాలేజీ పరిసర ప్రాంతాలలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛమైన కడప నగరం సాధ్యమవుతుందని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రజల సౌకర్యార్థం ఒక నెల రోజుల్లోనే పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే, ఏళ్ల తరబడి పీడిస్తున్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు వెంటనే వాటర్ బోర్ వేయిస్తామని అక్కడి నివాసితులకు భరోసా ఇచ్చారు. అనంతరం హోమియోపతి మెడికల్ కాలేజీ పరిసరాల్లో జరిగిన పారిశుద్ధ్య పనులను ఆమె పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో నగర కార్పొరేటర్లు, టీడీపి నగర కమిటీ సభ్యులు, బూత్ ఇంచార్జ్ లు, సుధాకర్ యాదవ్, రామచంద్రారెడ్డి, వీరారెడ్డి, హరి ప్రసాద్, ఓబయ్య, సమర, శివ, రామాచారి, జగన్నాథచారి, శేఖర్పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ప్రొద్దుటూరు కోసం



ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్: స్వర్ణ ఆంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల థీమ్ జీరో శానిటేషన్ లో భాగంగా శనివారం ప్రొద్దుటూరు పట్టణంలోని గీతాశ్రమం యందు గల గ్రౌండ్ లో గల సెప్టిక్ గుంతని సెప్టిక్ ట్యాంక్ మెషిన్ సహాయంతో క్లీన్ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమం తర్వాత మున్సిపల్ కమీషనర్ సి రవి చంద్రా రెడ్డి మాట్లాడుతూ ప్రజలు అందరూ కూడా కనీసం 2 సంవత్సరాలకి ఒకసారి తమ ఇళ్లలోని సెప్టిక్ గుంతలను క్లీన్ చేయించుకోవాలని ఇలా చేయించుకోవడం వలన కాలువల యందు దుర్వాసన తగ్గుతుంది అని కనుక ప్రజలు తమ ఇళ్లలోని సెప్టిక్ గుంతలను క్లీన్ చేయించుకోమని పిలుపు ఇవ్వడం జరిగినది. పట్టణం యందు చెత్తను తరలించడానికి 3 పెద్ద కంపాక్టర్లు 3 చిన్న కంపాక్టర్లను వాడి పురపాలక సంఘ పరిధిలోని సగం చెత్తను దాదాపుగా పెద్ద మిషన్ల సహాయంతో మనుషులు కష్టపడకుండా కంపాక్టర్ల ద్వారా తరలించడం జరుగుతుందని తెలియజేశారు. మరియు ప్రొద్దుటూరు ప్రజలందరూ కూడా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణానికి మేలు చేయవలసిందిగా పిలుపు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం యందు శానిటరీ సూపర్వైజర్ నూర్ భాషా , శానిటరీ ఇన్స్పెక్టర్ సుబ్బరాయుడు, ప్రసాద్ మరియు వార్డు శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

## వంటగది లేకపోవడంతో ఆరుబయట వంట చేయడం ఇబ్బందిగా ఉంది



సంబేపల్లి మేజర్ న్యూస్ : మండల పరిధిలోని శెట్టిపల్లి పంచాయతీ కస్పాలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వంటగది లేకపోవడంతో వంట ఏజెన్సీ నిర్వాహకులు ఆరుబయట వంట చేయాలంటే ఇబ్బందిగా ఉందని పేర్కొంటున్నారు చిన్నపాటి వర్షం పడిన వంట చేయడానికి వీలు కావడం లేదని చెబుతున్నారు పాఠశాలలో 161 మంది విద్యార్థులు ఉన్నారు ఉదయం 10 గంటలకు భోజనం చేయడానికి మొదలు పెడితే మధ్యాహ్నం 12 గంటలు అవుతుంది వంటగదిలేక ఇబ్బంది పడుతున్నామని ఉపాధ్యాయులకు చెబితే వారు కూడా పట్టించుకోవడం లేదు ఇలా ఎన్ని రోజులు అవస్థలు పడాలో అర్థం కావడం లేదని పేర్కొన్నారు ఇక చేసేదేమీ లేక సొంత నిధులతో రేకులు వేసుకోవాల్సి వచ్చింది బియ్యం సరుకులు దాచుకోవడానికి దాత చిన్నపాటి గదిని ఏర్పాటు చేశారు సంబంధిత అధికారులు స్పందించి వంటగదిని నిర్మించాలని వారు కోరుతున్నారు.

## స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రలో ప్రజలు భాగస్వాములు కావాలి




మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి పిలుపునిచ్చారు. శనివారం పంచాయతీ పరిధిలో స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవంలో భాగంగా స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్రపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చలపతి మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అన్నారు. స్వచ్ఛమైన గాలి,ఆరోగ్యకరమైన జీవనం ప్రజలకు ఎంతో అవసరమన్నారు. ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా పంచాయతీ అధికారులు ఏర్పాటు చేసిన చెత్త కుండీలలో వేయాలన్నారు. పంచాయతీలో ప్రతిరోజు పారిశుధ్య పనులు చేపట్టి పంచాయతీలో ఆరోగ్యకర,ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నెలకొల్పుతున్నామన్నారు. పంచాయతీ ప్రజల శ్రేయస్సుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని,తద్వారా కురవంక పంచాయతీని అన్ని రంగాల్లో ముందు వరుసలో నిలిపామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు నాగరాజ,గొంగడి కృష్ణమూర్తి,పంచాయతీ, సిబ్బంది పాల్గొన్నారు.

## తాడిగొట్లలో నువ్వుల పంటపై రైతులకు శిక్షణ



చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ : చింతకొమ్మదిన్నె మండలం తాడిగొట్ల గ్రామంలో నువ్వుల పంట (సెసమం) యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఏరువాక కేంద్రం సమన్వయకర్త డా. ఎన్. కృష్ణ ప్రియ నిర్వహించారు. ఈ కార్యక్రమం షెడ్యూల్డ్ కులాలు ఉప ప్రణాళిక (ఎస్?సీపీ) కింద ఐఐఓఆర్ హైదరాబాద్ వారి ఆర్థిక సహకారంతో నిర్వహించబడింది. శిక్షణా కార్యక్రమంలో నువ్వుల పంటను విత్తనం ఎంపిక నుంచి పంట కోత వరకు అనుసరించాల్సిన ఆధునిక, శాస్త్రీయ సాగు పద్ధతులపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డా. ఎన్. కృష్ణ ప్రియ మాట్లాడుతూ, నాణ్యమైన విత్తనాల ఎంపిక, సరైన విత్తన శుద్ధి, తగిన విత్తే సమయం, సిఫారసు చేసిన ఎరువుల వినియోగం, సమర్థవంతమైన కలుపు నియంత్రణ, సమగ్ర పురుగులు-- తెగుళ్ల యాజమాన్యం మరియు సరైన కోత పద్ధతులు పాటిస్తే నువ్వుల పంటలో అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న రైతులు తమ సందేహాలను నివృత్తి చేసుకొని, ప్రాయోగిక సమాచారాన్ని పొందారు. ఈ విధమైన శిక్షణా కార్యక్రమాలు రైతుల ఆదాయం పెంపుకు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు.

# చెత్త సేకరించే వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లారి



పీలేరు మేజర్ న్యూస్ : స్వర్ణాంధ స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలోని పంచాయతీ కార్యాలయంలో స్వర్ణాంధ - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొని అధికారులు, కూటమి శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి చెత్త సేకరించే నూతన వాహనాన్ని పచ్చిజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్యం, ప్లాస్టిక్ రహితం చెత్త సేకరణ పై అధికారులు,పంచాయతీ సిబ్బంది, ప్రజలు కలిసి పర్యావరణ పరిరక్షణ కోసం ఆరోగ్యకరమైన గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు అందరూ భాగస్వాములు కావాలని సూచించారు. చెత్తను సేకరించడం పిచ్చి మొక్కలను తొలగించడం నాణ్యమైన పచ్చుతనాన్ని పెంచడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రతి నెల మూడో శనివారం ఈ కార్యక్రమం చేపట్టి ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. పంచాయతీ కార్మికులతో మాట్లాడుతూ పట్టణాలు, గ్రామాలు పరిశుభ్రంగా ఉంచడంలో ప్రధాన పాత్రమీదేనని అనంతరం అందరితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు శివకుమార్, ఎంపీడీవో శివశంకర్, పంచాయతీ ఈవో బ్రహ్మానంద రెడ్డి, కూటమి శ్రేణులు, మండల అధ్యక్ష కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాలు, మహిళలు, నల్లారి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు మన అందరి హక్కు : తాహసిల్దార్ స్పందన




చిట్వేలి మేజర్ న్యూస్ : ఓటు అన్న ఆయుధంతో ఓటు హక్కును మన జాతీయ హక్కుగా భావించాల్సిన భారత దేశ పౌరులుగా మన బాధ్యత అని ఎన్నికల కమిషన్ ప్రభుత్వ ఆదేశాల మేరకు జాతీయ ఓటర్ల దినోత్సవం అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగిందని. చిట్వేలి తాసిల్దార్ స్పందన, డిప్యూటీ తాసిల్దార్ రామ్మోహన్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ నిఖిల్, అన్నారు. శనివారం, జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా చిట్వేలి జిల్లా ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎన్సిసి విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. ఓటు హక్కు మన హక్కు మన బాధ్యత అనే సందేశం తో ర్యాలీ కొనసాగిందన్నారు. ఓటు హక్కు విలువ స్వేచ్ఛాయుతంగా ఓటు హక్కును వినియోగించుకున్నప్పుడే భారత దేశ పౌరులుగా గర్వకారణం అన్నారు. భయం లేకుండా ఓటు వేయాల్సిన అవసరం ఉందని వివరించారు. ఓటు హక్కును ప్రతి ఒక్క పౌరుడు వినియోగించుకోవాలని ప్రజలను వారు కోరారు. కొత్త బస్టాండ్ ఎన్టీఆర్ సర్కిల్ వద్ద మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రెవిన్యూ సిబ్బంది విద్యార్థులు ఎన్సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా మార్ట్ ఆవరణంలో రైతు అంగడి ఏర్పాటు



ఖాజీపేట మేజర్న్యూస్ : ఖాజీపేట మండలంలో రైతులకు, వినియోగదారులకు మేలు చేకూర్చే విధంగా రైతు అంగడి ఏర్పాటు చేయడానికి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఖాజీపేట మండల పరస్పర సహాయ సహకార పొదుపు సంఘం లిమిటెడ్, మండల మహిళా మార్ట్, రైతు ఉత్పత్తిదారుల సంఘం మరియు ప్రకృతి వ్యవసాయం సమన్వయంతో ఈ రైతు అంగడిని ఏర్పాటు చేయాలని ప్రణాళిక రూపొందించారు. ఈ రైతు అంగడిలో రైతులు తాము స్వయంగా పండించిన పంటలను మధ్యవర్తులు లేకుండా నేరుగా వినియోగదారులకు విక్రయించనున్నారు. ముఖ్యంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన ఆకుకూరలు, కూరగాయలు, ఇతర పంటలు అధికంగా అందుబాటులో ఉండనున్నాయి. ప్రస్తుతం ఖాజీపేట మండల సమాఖ్య సమావేశాలు జరిగే రోజుల్లో మాత్రమే ప్రకృతి వ్యవసాయ పంటల విక్రయాలు జరుగుతున్న పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో మహిళా మార్ట్ ఆవరణంలో శాశ్వతంగా రైతు అంగడిని ఏర్పాటు చేయడం ద్వారా ప్రతిరోజూ ప్రజలకు తాజా, నాణ్యమైన కూరగాయలు అందుబాటులోకి తీసుకురావాలని నిర్వాహకులు నిర్ణయించారు. ఈ రైతు అంగడి ఏర్పాటు వల్ల ఒకవైపు రైతులకు గిట్టుబాటు ధర లభించనుండగా, మరోవైపు వినియోగదారులకు రసాయనాలు లేని ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు లభించనున్నాయని వారు తెలిపారు. ప్రజలు ఈ రైతు అంగడిని వినియోగించుకొని రైతులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపిఎం రఘు, ఏపిఎం శివప్రసాద్, ఏపిఎం శైలజ, సీసీలు, ఏపీ సీఎం అఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితం యువతకు ఆదర్శం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : రక్తదానం ప్రాముఖ్యత తెలియజేస్తూ యువతలో రక్తదాన ప్రేరణ కల్పిస్తున్న హెల్పింగ్ మైండ్స్ సేవలు నేటి యువతకు ఆదర్శమని వన్ టౌన్ ఎస్.ఐ దిలీప్ కుమార్ పేర్కొన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతిని పురస్కరించుకొని హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో మదనపల్లి బెంగళూరు బస్టాండులో రక్తదాన శిబిరం నిర్వహించారు. ముందుగా నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి రక్తదాన శిబిరం ప్రారంభించారు. రక్తదాన శిబిరంలో 36 మంది రక్తదానం చేశారు. రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్.ఐ దిలీప్ కుమార్ ను దుశ్శాలువా,మొమెంటో పూలమొక్కతో హెల్పింగ్ మైండ్స్ బృందం సన్మానించింది. ఈ సందర్భంగా ఎస్.ఐ దిలీప్ కుమార్ మాట్లాడుతూ 13 ఏళ్ల నుండి ప్రజాశ్రేయస్సు కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్న హెల్పింగ్ మైండ్స్ సేవలు నేటి యువతకి ఆదర్శమని,రక్తదానం ప్రాణదానంతో సమానమని రక్త దానం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని,రక్తదానం చేస్తే ఆరోగ్యవంతులుగా కూడా అవుతారని పేర్కొన్నారు. అనంతరం హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ నేతాజీ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని,రక్తదాన శిబిరంలో ఉత్సాహంగా ముందుకు వచ్చి రక్తదానం చేసిన ప్రతి ఒక్క రక్తదాతకు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి తమవంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి వాలంటరీ బ్లడ్ బ్యాంక్ ఆఫీసర్ బాలచంద్ర నాయుడు,టెక్నీషియన్ కృష్ణ,హెల్పింగ్ మైండ్స్ సభ్యులు పవన్,నవీన్,కమ్మల ఆనంద్,అబ్దుల్లా,ఖాజా,వెంకటేష్ కృష్ణప్ప,కరుణాకర్,సాయి దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర




పులివెందుల మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా జనవరి నెల థీమ్ జీరో గ్యాప్ శానిటేషన్ కార్యక్రమం మునిసిపల్ కమీషనర్ అద్వర్యం లో నిర్వహించారు. ఇందులో భాగంగా పులివెందుల పురపాలక సంఘం పరిధిలో జరిగే ఘన ద్రవ్య వ్యర్థాల నిర్వహన, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్వహణ, ప్రతి సంవత్సరానికి సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ , కమ్యూనిటీ టాయిలెట్ల వినియోగం మరియు బహిరంగ మలమూత్ర విసర్జన నిషేధం మరియు పారిశుధ్య కార్మికుల సంరక్షణ, వారికి అందించవలసిన సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి, స్వచ్ఛ ప్రతిజ్ఞ చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం లొ మునిసిపల్ ఛైర్మన్ వరప్రసాద్, పట్టణ ట్రాఫిక్ CI, హాజీ వలి కౌన్సిలర్లు, కో అప్షన్ మెంబెర్, మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది,మెప్మా సిబ్బంది, పారిశుధ్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## సంకల్ప పాదయాత్రలో నిర్మాత బండ్ల గణేష్‌ను కలిసిన పులివెందుల టీడీపీ నేతలు



పులివెందుల మేజర్ న్యూస్: పులివెందుల: ప్రముఖ నటుడు, నిర్మాత బండ్ల గణేష్ చేపట్టిన తిరుమల సంకల్ప పాదయాత్రకు మద్దతు పెరుగుతోంది. ఈ క్రమంలో పులివెందులకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వైవి మల్లికార్జునరెడ్డి మరియు కాంబల్లి గంగాధర్ రెడ్డి ఆయనను కలిశారు. బండ్ల గణేష్ పాదయాత్రకు సంఘీభావంగా వారు కూడా యాత్రలో పాల్గొని ఉత్సాహపరిచారు. దైవ దర్శనం కోసం చేస్తున్న ఈ సంకల్పం దిగ్విజయంగా పూర్తి కావాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## జాతీయ బాలికల దినోత్సవం రోజున బాలికలకు స్పోర్ట్స్ కిట్లు



పులివెందుల మేజర్ న్యూస్: పులివెందుల పట్టణం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా కడప మై భారత్ కేంద్ర సహకారం తో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు గంగిరెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సభ్యులు కృష్ణారెడ్డి, శైలజ,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతులమీదుగా వ్యాయామ ఉపాధ్యాయులు, బాలికలకు చెస్,హ్యాండ్ బాల్, ఫుట్ బాల్,వాలీబాల్ నెట్ తో కూడిన తదితర క్రీడా సామాగ్రి ని శనివారం పాఠశాలలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలిక ఎదిగితేనే దేశం అభివృద్ధి చెందుతుంది అని,బాలికల అభివృద్ధి, ఎదుగుదల అవ్వాలి అంటే చదువుతో పాటు క్రీడలలో రాణించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మూత్ర విసర్జన చేయకూడదనే అంశంపై అవగాహన ర్యాలీ




రాజంపేట మేజర్ న్యూస్ : రాజంపేట మున్సిపల్ పట్టణ పరిధిలో శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీ మున్సిపల్ కార్యాలయం నుంచి కొత్త బస్టాండ్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు బహిరంగ ప్రదేశాల్లో మూత్ర విసర్జన చేయకూడదనే విషయంపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ప్రజల్లో పరిశుభ్రతపై చైతన్యం కలిగించేందుకు మానవహారం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఎస్. లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో రాలిని నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ అధికారులు ప్రజలు సహకరించి పరిశుభ్రతను కాపాడుతూ, బహిరంగ ప్రదేశాల్లో మూత్ర విసర్జన చేయకుండా స్వచ్ఛత నిబంధనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్లానింగ్ ఆఫీసర్, మెప్మా సి ఎం ఎం, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ జిల్లాగా మార్చేందుకు ప్రతిఒక్కరు కృషిచేయాలి.... జిల్లా కలెక్టర్



రాజంపేట మేజర్ న్యూస్: రాజంపేట: స్వర్ణాంధ్ర,స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా కడప జిల్లాను కాలుష్య రహిత స్వచ్ఛ జిల్లాగా తీర్చి దిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శనివారం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పిలుపునిచ్చారు. స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా,రాజంపేట పార్లమెంట్ మరియు నియోజకవర్గం కూచివారిపల్లె గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో, జిల్లాలోనే మొట్టమొదటి "స్వచ్ఛ రథం" ను జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా కూచివారిపల్లె గ్రామ పంచాయతీలో నిర్వహణలో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని రాజంపేట సబ్ కలెక్టర్ భావన తో కలసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కార్యాలయం వద్ద స్వచ్ఛ రథాన్ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. తదనంతరం స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధనలో భాగంగా, జిల్లాలో మనం కూడా స్వచ్ఛత వైపు ఒక ముందడుగు వేశామన్నారు. జిల్లాలోనే మొట్టమొదటి స్వచ్ఛ రథాన్ని కూచివారిపల్లెలో ప్రారంభించుకోవడం హర్షణీయం అన్నారు. జిల్లా లో వినూత్నంగాప్రారంభించిన ఈ స్వచ్ఛరథం ద్వారా ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి తేదీ, పొడి వ్యర్థాలను వేర్వేరుగా సేకరించడం తోపాటు, వ్యర్థాలను సేకరించినందుకు ప్రతిఫలంగా ప్రజలకు అవసరమైన విలువ ఆధారిత నిత్యవసర వస్తువులను కూడా అందివ్వడం జరుగుతోందన్నారు. ఒక విధంగా ఈ విధానం చెత్త నుండి ఆదాయాన్ని గడించడమే అని చెప్పవచ్చునన్నారు. ఈ విధానం ద్వారా గ్రామాలు, పట్టణాలలో వ్యర్థాలను కూడా వృధా చేయకుండా, ఎక్కడ పడితే అక్కడ పారవేయకుండా, ఒక క్రమ పద్ధతిలో తడి, పొడి వ్యర్థాలను వేరు చేసే బాధ్యత కూడా పెరుగుతుందన్నారు. వ్యర్థాలను స్వచ్ఛ రథాల్లో అప్పగించడం, వారికి అవసరమైన నిత్యావసర వస్తువులను తీసుకోవడం అనేది ఒక రీ సైక్లింగ్ పద్ధతిగా అలవడుతుందన్నారు. ఇలాంటి స్వచ్ఛ రథాలను జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తే.. ప్రతి ఒక్కరూ స్వచ్ఛత వైపు బాధ్యతగా అడుగుస్తారని తెలిపారు. అంతేకాకుండా ప్రభుత్వం ప్రజారోగ్య పరిరక్షణ కోసం అవలంభిస్తున్న చక్కటి పారిశుధ్య విధానాలను ప్రతి పౌరుడు సామాజిక బాధ్యత గా భావించి స్వచ్ఛ గ్రామాలు, స్వచ్ఛ పట్టణాలను తీర్చి దిద్దడంలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఎవరి గ్రామాన్ని వారు ఆదర్శంగా తీసుకునే స్థాయికి పంచాయతీ ప్రజలే తీసుకెళ్లాలన్నారు. ప్రతినెలా మూడవ శనివారాన్ని స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర పాటించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు. అధికారులు కూడా ప్రతి నెలా స్వచ్ఛ దివస్ కార్యక్రమాల్లో భాగంగా, జిల్లా అంతటా పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని, తడి పొడి చెత్తలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. జెడ్పి సీఈఓ ఓబులమ్మ, స్థానిక తహసీల్దార్ యస్. పీర్‌ముని, స్థానిక యం డి ఓ. పి. వరప్రసాద్, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, మహిళా సంఘాల సభ్యులు, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

## తిమ్మసముద్రం ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు అశోక రాజుకు ఘన సన్మానం



సుండుపల్లె మేజర్ న్యూస్ : తిమ్మసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎనిమిదవ తరగతి విద్యార్థులు హర్షప్రియ, కాశీ విశ్వ గౌడ్లు గణిత ఉపాధ్యాయుడు అశోక రాజు గారి ఆధ్వర్యంలో ప్రదర్శించిన 2ణ,3ణ ఆకారాల అవగాహన నమూనా రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం పొందింది. తదుపరి హైదరాబాదులో నిర్వహించిన దక్షిణ భారత స్థాయి విజ్ఞాన ప్రదర్శన మేళా కు ఎంపిక కాబడింది. దక్షిణ భారత స్థాయి విజ్ఞాన ప్రదర్శన మేళ నందు రాష్ట్రస్థాయి నాలుగవ బహుమతి పొందింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుండుపల్లి నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి 2, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులందరూ అశోక రాజును ఘనంగా సన్మానించారు

## పేదల కడుపు కొడుతున్న నరేంద్ర మోడీ



రాజంపేట రూరల్ మేజర్ న్యూస్ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి పథకాన్ని బలహీనపరిచి నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదల కడుపు కొడుతోందని ఏపీ సి సి కార్యవర్గ సభ్యులు అత్తింజేరి శ్రీనాథ్ అన్నారు. శనివారం రాజంపేట మండలం గుండ్లూరు గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎం జి న రేగా పథకాన్ని బలహీనపరిచారని పథకాన్ని నిర్వీరం చేసే దిశగా మోడీ ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ హామీ చట్టం కింద కేంద్ర ప్రభుత్వం 90% నిధులు ఈ పథకాన్ని కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వాలు కేవలం మాత్రమే నిధులు కేటాయించిందన్నారు. కానీ ఇప్పుడు అలా కాకుండా కొత్తగా ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన నల్ల చట్టాలు చట్టం అమలు అయితే కేంద్ర ప్రభుత్వం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వాలపై 40 శాతం నిధులు కేటాయించడం వల్ల రాష్ట్రాలు ఈ రుణాన్ని చెల్లించలేక ఉపాధి హామీ పూర్తిగా నిర్వీర్యం చేస్తాయన్నారు. ఎంజీ నరేగా ను పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ఉద్యమం సాగిస్తుందన్నారు. అనంతరం ఉపాధి హామీ కూలీలతో సంతకాలు సేకరించి ఎం జి నరేగా చట్టం అమలు పరచాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిసి నాయకులు వెంకటేష్, భాను ప్రకాష్, పండు రంగయ్య , శివప్రసాద్, సుబ్బయ్య , శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అనుకున్న లక్ష్యాలను సాధించాలి



కడప టౌన్, మేజర్ న్యూస్: ప్రతి బాలికను చదువనిద్దాం.. విద్యార్థిని దశ నుండే తాను అనుకున్న ఆశయాల సాధనకు ముందుకు వెళ్ళేలా ప్రోత్సాహం అందిద్దామని ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. సలీం బాషా అన్నారు. శనివారం జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా నగరానికి చెందిన గౌస్ నగర్ మైనార్టీ నాయకులు షేక్ అమానుల్లా బాలికలను చదవనిద్దాం అనే కర పత్రాలను విద్యార్థినిలకు పంపిణీ చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బాలికలు ఇష్టపడి చదివి కలెక్టర్ గా,డాక్టర్ గా,ఇంజనీర్లగా ఎదగాలని సూచించారు.సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుండాలని యువతులకు ఉద్బోధించారు.ఈ కార్యక్రమంలో రాయల్ కరీం సేవా సమితి అధ్యక్షులు అబ్దుల్ షేక్ రాయల్ కరీముల్లా,రఫీ ఖాన్, కామర్స్ డిపార్ట్మెంట్ అధ్యాపకురాలు పి.రాధిక, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## నగర పంచాయతీ కమిషనరుగా బి.రమాదేవి



బి.కొత్తకోట,మేజర్ న్యూస్: తంబళ్లపల్లె నియోజకవర్గం,బి.కొత్తకోట నగర పంచాయతీ కమిషనరుగా బి.రమాదేవి శనివారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ కమిషనరుగా పనిచేస్తున్న జీవి పల్లవి పదోన్నతిపై వెళ్లడంతో,ఏఓగా విధులు నిర్వర్తిస్తున్న రమాదేవిని కమిషనరుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కమిషనరుగా బాధ్యతలు స్వీకరించడం సంతోషంగా ఉందన్నారు.తన బాధ్యత మరింత పెరిగిందని,నగర పంచాయతీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తామని ఆమె వెల్లడించారు.నూతన కమిషనర్ రమాదేవికి నగర పంచాయతీ అధికారులు,సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## బద్వేల్ పట్టణాన్ని స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుదాం

### టిడిపి సమన్వయకర్త రితీష్ రెడ్డి -ఆర్డీవో చంద్రమోహన్ - కమిషనర్ నరసింహారెడ్డి




బద్వేల్ , మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరూ కొంత సమయం కేటాయించి బద్వేల్ పట్టణాన్ని స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దుదాంమని బద్వేల్ నియోజక వర్గటిడిపి సమన్వయకర్త రితీష్ రెడ్డి, ఆర్డీవో చంద్రమోహన్, కమిషనర్ నరసింహారెడ్డి సంయుక్తంగా తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర -స్వచ్ఛంధ్ర కార్యక్రమం శనివారం బద్వేల్ పురపాలక సంఘం నందు గల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బద్వేల్ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డి బద్వేల్ రెవిన్యూ డివిజన్ అధికారి చంద్రమోహన్ మునిసిపల్ కమీషనర్ నరసిం హారెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా కొంత సమయం కేటాయించి మన చుట్టుపక్కల పరిసర ప్రాంతాలన్నీ శుభ్రంగా ఉంచుకుంటే అనారోగ్యాల బారిన పడకుండా ఆరోగ్య వంతులుగా జీవిస్తారని అదేవిధంగా మన పరిసరాలన్నీ పరిశుభ్రతగా పాటిస్తే ఆంధ్రప్రదేశ్లోని బద్వేల్ పట్టణానికి ఒక ప్రత్యేక గుర్తింపు వస్తుందని వారు తెలిపారు. అనంతరం ప్రధాన రహదారుల వెంబడి పరిశుభ్రత పాటిద్దాం స్వర్ణాంధ్ర దిశగా పైనిద్దామను రికార్డులు పెట్టుకొని ర్యాలీ నిర్వహించారు. నాలుగు రోడ్ల కోడలు నందు జీరో-గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర అనే థీమ్ తో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయడం జరిగినది అనంతరం కూరగాయల మార్కెట్ ఎదురుగా గల పబ్లిక్ టాయిలెట్ లను పరిశీలించి పరిశుభ్రత పై సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులతో పాటు ఇతర డిపార్ట్మెంట్ అధికారులు,మీడియా మిత్రులు,మేధావులు, స్వయం సహాయక సంఘాలు స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు మరియు విద్యార్థులు హాజరయ్యారు.

## కుక్కల దాడి..చిన్నారికి తీవ్ర గాయాలు

### నిద్రమత్తులో పంచాయతీ అధికారులు



సుండుపల్లి, మేజర్‌న్యూస్ : కడప జిల్లా సుండుపల్లి మండలంలో కుక్కల స్వైర విహారం కలకలం రేపుతోంది. పంచాయతీ పాలన గాలికి వదిలేసిన పంచాయతీ అధికారుల నిద్రమత్తు వల్ల కుక్కల దాడిలో సుండుపల్లెలోని ఓ చిన్నారికి తీవ్ర గాయాలు అయ్యాయి. సుండుపల్లె గ్రామానికి చెందిన కరిష్మా(4) అని చిన్నారి ఆడుకుంటూ ఉండగా కుక్కల దాడిలో తీవ్ర గాయాలు అయిన సంఘటన చోటుచేసుకుంది. పంచాయతీలో కుక్కల దండు స్వైర విహారం చేస్తూ ఉన్న, వాటి కట్టడికి పంచాయతీ అధికారులు కనీస చర్యలు తీసుకోకపోవడం వలన ఈ సంఘటన జరిగినట్లుగా స్పష్టంగా అర్థం అవుతుందని, ధనార్జన పట్ల ఉన్న చిత్తశుద్ధి గ్రామ సమస్యలను పరిష్కరించడం పై పంచాయతీ అధికారులకు లేదని,కుక్కల దాడిలో గాయపడిన చిన్నారికి జరిగిన ఇబ్బందికి బాధ్యత అధికారులు తీసుకుంటారా? పలువురు బహిరంగంగా విమర్శిస్తున్నారు. కేవలం సుండుపల్లె గ్రామంలోనే కాకుండా మండల వ్యాప్తంగా ఉన్న అన్ని పంచాయతీల్లో కూడా కుక్కల స్వైర విహారం వల్ల పలువురు గాయాల పాలైనట్లు అధికారులు అలసత్వం వదిలి కుక్కల భారం నుండి విద్యార్థులను చిన్నపిల్లలను రక్షించాలని పలువురు కోరుకుంటు ఉన్నారు. సదరు సంఘటనపై మండల పరిషత్ అభివృద్ధి అధికారిని వివరణ కోరగా కుక్కల బెడద ప్రజలకు రక్షణ కల్పించే బాధ్యత పంచాయతీదే అని, నాలుగు రోజులలో చర్యలు తీసుకుని కుక్కల కట్టడికి ప్రయత్నం చేస్తామని ఆయన అన్నారు.



# వల్లూరులో అభివృద్ధికి శుభారంభం

### కేజీబీవీ జూనియర్ కాలేజ్ ప్రారంభం

### రూ.50 లక్షల సీసీ రోడ్లకు శంకుస్థాపన

### విద్యే భవిష్యత్ - రాష్ట్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి



**వల్లూరు మేజర్‌న్యూస్:** మండల పరిధిలో అభివృద్ధి పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయని, గ్రామీణ ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు, మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ (కేజీబీవీ) జూనియర్ కాలేజ్‌ను ఎమ్మెల్యే అధికారులతో కలిసి అధికారికంగా ప్రారంభించారు, ఈ సందర్భంగా విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, పేద కుటుంబాల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వసతి, భోజనం, మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పిస్తోందని తెలిపారు, అనంతరం వల్లూరు గ్రామ పరిధిలో రూ.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు, గ్రామాల్లో రహదారులు,తాగునీరు, విద్య, ఆరోగ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధిలో ప్రభుత్వం ఎక్కడా రాజీ పడదిలేదన్నారు, కూటమి ప్రభుత్వం దూరదృష్టితో పనిచేస్తోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధినే లక్ష్యంగా పెట్టుకొని పాలన సాగిస్తున్నారు, విద్యాశాఖ, ఐటీ శాఖమంత్రి నారా లోకేష్ ఆలోచనలతో రాష్ట్ర విద్యారంగానికి నూతన దిశ లభిస్తోందని, మంత్రి లోకేష్ దేశ విదేశాలు తిరుగుతూ, రాష్ట్ర విద్యాశాఖకు మంచి పేరు తీసుకొస్తున్నారు, విద్యార్థుల భవిష్యత్ కోసం ఆయన అహర్నిశలు కృషి చేస్తున్నారు అని కొనియాడారు, విద్యారంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకొస్తోందని, విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు, కమలాపురం నియోజకవర్గంలో అన్ని మండలాలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా నిరంతరం పనిచేస్తానని తెలిపారు, అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి సంసిద్దీన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తోందన్నారు, నాణ్యమైన విద్యతో పాటు వసతి, భోజనం, మౌలిక వసతులు కూడా అందిస్తోందని, విద్యార్థులు కష్టపడి చదివి గొప్ప స్థాయికి చేరుకోవాలి ప్రభుత్వం మీ వెంటే ఉందని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు సొసైటీ చైర్మన్ లేపాక నాగేశ్వర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీవాణి, ఏపీసి ప్రేమంత కుమార్, జిసిడిఓ రూతు ఆరోగ్య మేరీ, డిప్యూటీ ఎంపీడీవో రామమూర్తి, పంచాయతీరాజ్ ఏఈ ప్రశాంత్, ఎంఈఓ-1 కరిముల్లా, ఎంఈఓ-2 విజయ రెడ్డి, కేజీబీవీ ప్రిన్సిపాల్ నసీం మునిషా, మాజీ ఎంపీటీసీ రామకృష్ణారెడ్డి, కడప పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షుడు జయ సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు పుత్తా ఈశ్వర్‌రెడ్డి, మామిళ్ళ చెన్నారెడ్డి, కొప్పుల చిట్టిబాబు, మద్దూరి సురేష్, మధు, సుమన్, మధుసూదన్ రెడ్డి, ఎల్లప్ప గారి రామచంద్రారెడ్డి, ఆకుల వెంకటసుబ్బయ్య, ఆకుల శ్రీనివాసులు, శ్రీధర్‌రెడ్డి, శివారెడ్డి, రామ సుబ్బారెడ్డి, సుధాకర్ రెడ్డి, రమణ, రమణారెడ్డి, కృష్ణారెడ్డి, ఏ.బి.ఆర్.ఎస్. చీమల అంకిరెడ్డి, గురుప్రసాద్‌రెడ్డి, ఓబులేష్ యాదవ్, చిలుమూరు వెంకటసుబ్బారెడ్డి, కాంట్రాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, స్థానిక నాయకులు, అధికారులు, విద్యార్థులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## రాష్ట్ర బడ్జెట్లో సాగునీటి రంగానికి 15% నిధులు కేటాయించాలి : తులసి రెడ్డి




కడప సిటీ మేజర్ న్యూస్ : రాబోవు బడ్జెట్లో సాగునీటి రంగానికి 15 శాతం నిధులు కేటాయించి అసంపూర్తి సాగునీటి ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి అన్నారు.,శనివారం కడపలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు మెట్టప్రాంతాల సదస్సు జరిగింది.ఈ సదస్సుకు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు బి.నారాయణ అధ్యక్షత వహించారు. తులసి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.తులసి రెడ్డి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు బడ్జెట్లో 15% నిధులు సాగునీటి రంగానికి కేటాయించేవని అందువల్లనే శ్రీశైలం, నాగార్జునసాగర్, ధవలేశ్వరం బ్యారేజ్,ప్రకాశం బ్యారేజ్ లాంటి సాగునీటి ప్రాజెక్టులు పూర్తి అయ్యాయన్నారు. కాంగ్రెస్ హయాంలోనే తెలుగుగంగా, గాలేరు నగరి,హంద్రినీవా, వెలిగొండ, పులిచింతల ప్రాజెక్టులలో సింహభాగం పూర్తయ్యాయన్నారు.తర్వాత వచ్చిన ప్రభుత్వాలు బడ్జెట్లో సాగునీటి రంగానికి కేటాయింపులు తగ్గించిన కారణంగా ప్రాజెక్టుల నిర్మాణము నత్తనడకన సాగుతూవుంది.. తెలుగు గంగ,గా లేరు నగిరి, హంద్రీనీవా ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి 40 సంవత్సరాలు అయినా ఇంకా పూర్తి కాలేదన్నారు.కనీసం రాబోవు బడ్జెట్ లో నైనా సాగునీటి రంగానికి ఎక్కువ నిధులు కేటాయించి అసంపూర్తి సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలన్నారు. విభజన చట్టం ప్రకారము కడపలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారం నిర్మించాల్సి ఉన్నప్పటికీ 11 సంవత్సరాలు అయినా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం,రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి చేయకపోవడం దురదృష్టకరమన్నారు. విభజన చట్టం ప్రకారము కేంద్ర ప్రభుత్వము బుందేల్ఖండ్ తరహాలో రాయలసీమకు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ నిధులు ఇవ్వాల్సి ఉండగా ఇవ్వకపోవడం శోచనీయం.కాంగ్రెస్ హయాంలో కడప రాయచోటి మదనపల్లి బెంగళూరు రైలు మార్గం మంజూరై పెండ్లిమర్రి కు పూర్తి అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వని కారణంగా పనులు అర్ధాంతరంగా నిలబడిపోయాయన్నారు. మ్యాచింగ్ గ్రాంట్ ను వెంటనే విడుదల చేసి పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ ప్రధానమైన మన రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి రంగాన్ని నిర్లక్ష్యం చేయడం అత్యంత దురదృష్టకరం అన్నారు. ప్రొఫెసర్ రామచంద్రయ్య మాట్లాడుతూ అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలి గాని అంతా అమరావతి అన్న విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవర్తించడం దురదృష్టకరమన్నారు.ఈ సదస్సులో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి మాదాల శ్యాం ప్రసాద్,ఉపాధ్యక్షులు కేవీ రమణ,సత్తార్, న్యాయవాది పాల్ సుధాకర్, గుర్రప్ప,విశ్వనాథ్,కృష్ణ కిరణ్,శివ, శివయ్య,నారాయణరెడ్డి, ప్రసాద్ గౌడ్ కులయప్ప,శ్యామలమ్మ, నాగరత్న,విజయ్ కుమార్, కే శంకర్,రాజేంద్ర,అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న,ఐచర్ రమణ,నామా వినయ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వారాహి క్రికెట్ టోర్నమెంట్



పెనగలూరు మేజర్ న్యూస్ : తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ పెనగలూరు మండలంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ మైదానం నందు వారాహీ క్రికెట్ క్రీడా టోర్నమెంట్ జనసేన మండల సీనియర్ యువ నాయకులు యర్రం శెట్టి హరిబాబు మరియు కొణిదల సాయికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడ ముగింపునాకు రైల్వే కోడూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ మరియు రాష్ట్ర జనసేన పార్టీ కార్యదర్శి తాతం శెట్టి నాగేంద్ర మరియు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి వీరి చేతుల మీదుగా గెలిచిన సాతపల్లి జట్టుకు బహుమతులు అందజేయడమైనది,ఈ వారాహి టోర్నమెంట్లో మొదటి బహుమతిగా సాతపల్లి జట్టుకు రెండో బహుమతి సింగనమల జట్టుకు అందించారు,ఈ కార్యక్రమంలో గోబ్బురు హరి, కోనేటి శివ, ( సచిన్) సోమేసుల తులసిరామ్ , గుత్తి మోహన్ కృష్ణ, ఓదేటి శివయ్య, సురేష్ బాబు,లింగాం నరేష్, ఉగ్ర నరసింహ మనోజ్ కుమార్ రెడ్డి, హరి, మరియు జనసేన కార్యకర్తలు నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

## బాలికల దినోత్సవం సంధర్భంగా విద్యార్థినిలకు అవగాహన



కడప టౌన్, మేజర్న్యూస్: జాతీయ బాలికల దినోత్సవం సందర్భముగా జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు ఆదేశాల మేరకు జిల్లా మాస్ మీడియా అధికారిణి డి. భారతి ఆధ్వర్యంలో డెమో బృందము కడపలోని ఏ.పీ. రెసిడెన్షియల్ ఉన్నత పాఠశాల చిన్న చౌక్ నందు బాలికలకు అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమములో భాగంగా సమాజం లో బాలికల ప్రాముఖ్యత, మహిళా సాధికారికత గురించి వివరించడం జరిగినది.అలాగే బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరించడం జరిగినది. ప్రభుత్వము బాలికల కోసం ప్రవేశపెట్టిన పథకాల గురించి, స్త్రీ పురుషుల సమానత్వం గురించి తెలిపారు. పి.సి.అండ్ పి.ఎన్.డి.టి. చట్టం, పోక్సో చట్టం, బాల్య వివాహాల గురించి, వాటి వలన కలుగు అనర్ధాల గురించి చెప్పారు.వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమమునందు ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ మాధవి లత ,డిప్యూటీ డెమో ఆర్. ప్రసన్న లత, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ జయప్రకాష్, లీగల్ కన్సల్టెంట్ పాలేశ్వరరావు, ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి నూర్బాష దూదేకుల విభాగం అధ్యక్షులుగా దుర్గం శివ నాగేంద్ర



**దువ్వూరు, వీఎన్పల్లె, మేజర్ న్యూస్** : మైదుకూరు నియోజకవర్గము వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నూర్ భాషా దూదేకుల విభాగం అధ్యక్షులుగా దుర్గం శివ నాగేంద్ర. దువ్వూరు మండలం యం. యర్రబల్లె గ్రామానికి చెందిన దుర్గం శివ నాగేంద్రను నియమించినట్లు అయన శనివారం తెలిపారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ తనను నియోజకవర్గం నూర్ భాషా సంఘం అధ్యక్షులుగా నియమించినందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డికి, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కాంగ్రెస్ శిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లి రఘురామిరెడ్డికి, జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డికి, ఎంపీపీ కానాల జయ చంద్రారెడ్డి , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డికి మండలంలోని వైకాపా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను తెలిపారు. శివ నాగేంద్ర కు నియోజకవర్గం నూర్ భాషా అధ్యక్షులుగా నియమించినందుకు వైకాపా నాయకులు అభినందనలు తెలిపారు.

## ఘనంగా విశ్వం ఎంబీఏ విభాగం ఫ్రెషర్స్ డే వేడుకలు



కురబలకోట,మేజర్ న్యూస్ : అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాల నందు శనివారం ఘనంగా ఆసంతు – 26 ప్రోగ్రాం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డి.రమణా రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం నుండి ఎం.బి.ఏ విద్యార్థులకు ప్లేస్ మెంట్లు టాప్ కంపెనీలలో వస్తున్నాయని దానికి తగినట్లుగా తమ లైఫ్ స్కిల్స్ బాగా పెంచుకోవాలని అకాడమిక్స్ లో ఉత్తమ ఫలితాలు సాదించాలని తెలిపారు.అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.ఎస్ గౌస్ బాషా మాట్లాడుతూ విశ్వం కాలేజీ ఎం.బి.ఏ విద్యార్థులు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మానేజ్మెంట్ కు ధీటుగా పోటీలో తమ నైపుణ్యాలను పెంచుకోవాలని తెలిపారు.డిపార్ట్మెంట్ విభాగ అధిపతి డాక్టర్ మీనాజ్ మాట్లాడుతూ ఎం.బి.ఏ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఫ్రెషర్స్ డే నిర్వహించి తద్వారా విద్యార్థుల మధ్య స్నేహసంబంధాలు బాగా ఉండాలని అకడమిక్స్ లో మంచి ఉత్తీర్ణత సాధించాలని,సీనియర్లను గౌరవించి వారి సలహాలను తీసుకోవాలని తెలిపారు. ఆటల పోటీలలో ప్రతిభ చూపించిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి మరియు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గౌస్ బాషా ప్రశంసా పత్రాలు,పతకాలను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ టి.ఎస్.గౌస్ బాషా,డాక్టర్ బి.డి వెంకటరమణా రెడ్డి,డీన్స్,హెచ్.ఓ.డీస్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా యజ్ఞంలో అందరూ భాగస్వాములు కావాలి

**- ప్రజలకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పిలుపు - హాజరైన ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా**



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : స్వచ్ఛత యజ్ఞంలో ప్రజలందరూ మంచి స్ఫూర్తితో పాల్గొని భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పిలుపునిచ్చారు.శనివారం జీరో గ్యాప్ సానిటేషన్ ఆంధ్ర థీమ్ తో ఇంటి వద్ద కంపోస్టింగ్ (సస్టైనబుల్ సానిటేషన్ అండ్ వేస్ట్ మేనేజ్మెంట్) అనే నినాదంతో మదనపల్లె నియోజకవర్గంలోని తట్టివారి పల్లి వద్ద నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందులో భాగంగా రాష్ట్రస్థాయిలో చిత్తూరు జిల్లా నగిరి నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా శనివారం నిర్వహించడం జరుగుతుండగా,అన్నమయ్య జిల్లా మదనపల్లి ప్రాంతంలో నిర్వ హించడం జరుగుతున్నదని తెలిపారు.ఈ సందర్భంగా స్వచ్ఛ రథాన్ని అధికారికంగా ప్రారంభించారు.స్వచ్ఛ రథం ద్వారా ప్రతి ఇంటి వద్ద ఉన్న పనికిరాని గృహవ్యర్థాలు,ఖాళీ ప్లాస్టిక్ బాటిల్స్,పాత ప్లాస్టిక్ వస్తువులు,పాత నోటుబుక్స్ ను సేకరించడం జరుగుతుందని తెలిపారు.సేకరించిన వ్యర్థాలను స్క్రాప్ డీలర్లకు అందజేసి,రీసైక్లింగ్?కు వినియోగించనున్నట్లు వివరించారు.హౌస్? హోల్డ్?ల నుండి సేకరించిన వ్యర్థాలకు ముందుగానే నిర్ణయించిన రేటు ప్రకారం సమాన విలువ గల నిత్యావసర వస్తువులు,కూరగాయలు,సబ్బులు తదితర వస్తువులను ప్రజలకు అందించడం జరుగుతోంది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు తమ వద్ద ఉన్న వ్యర్థాలను ఇచ్చి,దానికి సమాన విలువ గల కూరగాయలు అవసరమైన సరుకులు పొందారు.ఈ స్వచ్ఛరథాల కార్యక్రమం విజయవంతమైతే,జిల్లా వ్యాప్తంగా మరిన్ని స్వచ్ఛ రథాలను ప్రవేశపెట్టి ప్రతి వీధి నుండి చెత్త సేకరణకు అదనపు మార్గంగా ఉపయోగించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ప్రజలకు మరింత దగ్గరైందని,శుభ్రత పట్ల ప్రజల్లో బాధ్యత పెరుగుతుందని పేర్కొన్నారు.కేవలం వ్యక్తిగత శుభ్రత మాత్రమే కాకుండా పరిసర ప్రాంతాలను కూడా క్లీన్ అండ్ గ్రీన్?గా ఉంచడం ఎంతో అవసరమని సూచించారు.ప్రతి పౌరుడు తన ఇంటి ముందు భాగం,వీధి పరిసరాలను శుభ్రంగా ఉంచితే కాలనీ,గ్రామం,పంచాయతీ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.స్థానిక మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ ఒక్క కిలో వ్యర్థాలకు సుమారు రూ.20 విలువ గల వస్తువులు అందించడం ద్వారా చెత్తను భారంగా కాకుండా ఒక వనరుగా ప్రజలు చూడగలుగు తున్నారని తెలిపారు.ఈ విధానం ద్వారా రీసైక్లింగ్?కు ప్రోత్సాహం లభించడంతో పాటు,వీధులు,కాలనీలు పరిశుభ్రంగా మారుతున్నాయన్నారు.శుభ్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని,ప్రతి పౌరుడు తన ఇంటి ముందు భాగం,వీధి పరిసరాలను శుభ్రంగా ఉంచినప్పుడే నిజమైన క్లీన్ అండ్ గ్రీన్ సమాజం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రజల సహకారంతో స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## అంతర్జాతీయ బాలికల దినోత్సవం



**ఎర్రగుంట్ల, వీఎన్పల్లె** మేజర్న్యూస్ : కౌమార్ దశలోకి వచ్చిన బాలికలు పాటించాల్సిన జాగ్రత్తలు గురించి, సమాజంలో బాలికల, మహిళల పట్ల జరుగుతున్న దారుణాల కు గురి కాకుండా జాగ్రత్తలు వహించాలని వైద్యాధికారి సాయి చరిత్ర రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలోజిల్లా పరిషత్ పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికల విద్య, బాల్య వివాహాలు నిర్మూలన పై ఆత్మ రక్షణ విధానాలపై అవగాహన కలిపించారు. సేవ్ చైల్డ్, సేవ్ వరల్డ్ అని నినాధాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. సుకన్య సమృద్ధి యోజన పథకంలో వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ నాగ మునిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మనాభం, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పార్వతమ్మ, హెల్త్ సెక్రటరీ గంగాభవాని, పుల్లమ్మ శోభారాణి మహిళా పోలీస్, ఉపాధ్యాయులు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆడపిల్ల దేశానికే గర్వ కారణం : మండల వైద్యాధికారి పి.ఓబులేసు




**చాపాడు, వీఎన్పల్లె, మేజర్న్యూస్:** మండలంలోని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వెదురూరు సచివాలయం లో నరహరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవం జరిగింది. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా నక్కల దిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి.ఓబులేసు మాట్లాడుతూ నరహరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని బాలికలను ఉద్దేశించి ఆడ పిల్లను పుట్టనిద్దాం,బతకనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం, ఆడ పిల్లదేశానికి గర్వ కారణం అని, ప్రతి సంవత్సరం జనవరి 24వ తేదీన జాతీయ బాలికా దినోత్సవం జరుపుకుంటారని తెలియజేశారు. సమాజంలో ఆడపిల్లలు సంఖ్య పెరగాలంటే ప్రజల్లో మార్పు రావాలని డాక్టర్ ఓబులేసు తెలియజేశారు. అనంతరం ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘవయ్య మాట్లాడుతూ భ్రూణ హత్యలకు పాల్పడితే చట్టరీత్యా నేరమన్నారు. ఆడ పిల్లల కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ప్రధానోపాధ్యాయుడు నరసింహ శాస్త్రి మాట్లాడుతూ మహిళలు పురుషుల కంటే ధీటుగా పని చేస్తూ అన్ని రంగాలలో విజయాలు సాధిస్తున్నారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘవయ్య, సూపర్ వైజర్ భవానీ, యం ఎల్ హెచ్ పి ఫర్హాట్ అంజుమ్, ఎ ఎన్ యం లక్ష్మీ, పాఠశాల ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్త రామ సుబ్బమ్మ, పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం




కలసపాడు మేజర్ న్యూస్ కలసపాడు మండల కేంద్రంలో శనివారం "జీరో గ్యాప్ శానిటేషన్" థీమ్‌తో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, మరియు మండల సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం.పి.డి.ఓ మహబూబ్ బీ మాట్లాడుతూ, ప్రతి గ్రామం మరియు ప్రతి ఇల్లు పూర్తిస్థాయి పరిశుభ్రతతో ఉండాలన్నదే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. పరిసరాల పరిశుభ్రతపై నినాదాలు చేస్తూ పాఠశాల విద్యార్థులు మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. పరిశుభ్రత పట్ల బాధ్యతను చాటుతూ విద్యార్థులు మరియు సిబ్బంది తో ప్రధాన కూడలి వద్ద భారీ మానవహారంగా ఏర్పడ్డారు. పాఠశాలలు మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో మరియి ఇండ్లు లలో టాయిలెట్ల నిర్వహణ ప్రాధాన్యతను వివరిస్తూ, నీటి వినియోగం మరియు పరిశుభ్రతపై ప్రత్యేక అవగాహన కల్పించారు. పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా, ప్రతిరోజూ శ్రమదానం చేస్తూ నా పరిసరాలను క్లీన్‌గా ఉంచుకుంటానని, ఇతరులకు కూడా సంపూర్ణ పారిశుధ్యం మరియు మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన కల్పిస్తూ నా వంతు బాధ్యతను నెరవేరుస్తానని ప్రమాణం చేయడమైనది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మురళీ మోహన్, సర్పంచ్ శివ లీల. సచివాలయ సిబ్బంది విద్యార్థి విద్యార్థులు ఉపాధ్యాయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆడపిల్ల అవనికే వెలుగు




**తొండూరు,మేజర్‌న్యూస్:**"ఆడపిల్ల అవనికే వెలుగు లాంటివారని సంతకొవ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని డాక్టర్. యన్. ముంతాజ్ అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం" పురస్కరించుకొని ఈరోజు సంతకొవ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని డాక్టర్. యన్. ముంతాజ్ గారి ఆధ్వర్యంలో ఆడపిల్లల బాలింతలకు పసుపు, కుంకుమ, పూలు పండ్లు, స్వీట్స్ తో డాక్టర్ గారు సత్కరించారు. తదుపరి సంతకొవ్వూరు జిల్లా పరిషత్ హైస్కూల్ నందు బాలికలను సమావేశపరచి రూతుక్రమము సమయంలో పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహార ప్రాముఖ్యత, లింగనిర్ధారణ పరీక్షలు చట్టప్రకారం మాత్రమే చేయించుకోవాలి, ఆడపిల్ల ల ఎదుగుదలలో వచ్చేమార్పులు, ఋతుక్రమ సమయం లో కలుగు సమస్యలగురించి బాలికలకు వివరించి అలా ఎవరికైన ఉన్నచో వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో అందు చికిత్స గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయ బృందం, డి. సుబ్రమణ్యం యం.పి.హెచ్.ఈ.ఓ, రాధా రుక్మిణి పి.హెచ్.యన్, సి.హెచ్.ఓ శ్రీలక్ష్మి, గంగాదేవి స్టాఫ్ నర్స్, ఆరోగ్యకార్యకర్తలు మేరీ, వరలక్ష్మి, ఆశా కార్యకర్తలు శారద, లక్ష్మీదేవి లు పాల్గొన్నారు.




## బద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనందు విద్యార్థులచే పంజాబీ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం

### గెలుపొందిన విద్యార్థులు బహుమతులు ప్రధానం






బద్వేల్, మేజర్‌న్యూస్ : బద్వేల్ పట్టణంలోనిశ్రీ కన్యకా పరమేశ్వరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శనివారం ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో భాగంగా పంజాబీ ఫుడ్ ఫెస్టివల్ మరియు క్రాఫ్ట్ టీచర్ లలిత భారతి నిర్వహించిన ఓరిగామి లను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పంజాబీ సంస్కృతిని ప్రతిబింబించే వివిధ పలు రకాల ఆహార పదార్థాలను స్వయంగా తయారు చేసి పాఠశాలకు తీసుకొచ్చి ప్రదర్శనకు ఉంచారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాజులపల్లి వెంకట సుబ్బారెడ్డి, మండల తాసిల్దార్ ఉదయ భాస్కర్ రాజు, పాఠశాల స్టాఫ్ సెక్రటరీ జి. భారతి, ఉపాధ్యాయులు, నాన్-టీచింగ్ సిబ్బంది మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.విద్యార్థులు తయారు చేసినవంటకాలనుఉపాధ్యాయులు ఐ. పరిమళ జ్యోతి, దేవానందం, ప్రకాష్ జడ్జస్?గా వ్యవహరించి పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. ఈ పోటీలలోమొదటి బహుమతి ఆయేషా, అఫ్సానా, మదీహా, జహీరాభాను రెండవ బహుమతి జోషిక, మహిమ, ఎం. పల్లవి, షేక్ సుహాన, సుహానమూడవ బహుమతి గురుప్రియ, శ్రీ వల్లి, సుశాంతి, అబ్దుల్ రహమాన్, లక్ష్మీ మనోజ, గంగ విజేతలగా ఎంపిక చేసి వారికి బహుమతులు అందజేసారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి కన్సొలేషన్ ప్రైజెస్కింద బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎస్. అనీషాబేగం, పి. ఆర్థర్, ఎం. శివప్రసాద్, జి. భారతి తదితరులు కార్యనిర్వహకులుగా వ్యవహరించారు. ఈ ఫుడ్ ఫెస్టివల్ విద్యార్థుల్లో జాతీయ సమైక్యత, సాంస్కృతిక అవగాహన పెంపొందించడంలో ఎంతో ఉపయోగపడిందని వక్తలు తెలిపారు.

## తల్లిదండ్రులు పిల్లల మానసిక ఆలోచనలను గమనిస్తూ ఉండాలి

### జూనియర్ సివిల్ జడ్జ్ చంద్రశేఖర్ రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్: జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జనవరి 24వ తేదీన శనివారం ఉదయం 11 గంటలకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సుకి మండల లీగల్ సర్వీస్ కమిటీ ఛైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కడప డి ఎల్ ఎస్ ఏ ఆదేశాల మేరకు జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జడ్జి మాట్లాడుతూ, చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇది బాలికల హక్కు అని, విద్య ఆరోగ్యం మరియు పోషణపై అవగాహన పెంచుకోవాలి అని అన్నారు. మానసిక ఉల్లాసాన్ని పెంచుకొని సమాజంలో జరుగుతున్న అకృత్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమాజంలో చిన్న పిల్లలు, యువతులు అత్యాచారాలు గురికాకుండా, ఎటువంటి అనుమానపూరిత టచింగ్ కలిగిన, మాటలు వినిపించిన వెంటనే తల్లిదండ్రులకు, పోలీసులకు ఫిర్యాదు చేయాలి అని తెలిపారు. అటువంటి వాటి నుండి రక్షణ కల్పించుకోవాలని, ఎటువంటి ఆశకు లోను కాకూడదని, అలా చేస్తే జరిగే అనర్థాలను గురించి బాలికలకు వివరించారు. క్రమశిక్షణ కలిగి ఉన్నత స్థాయి చేరుకునే విధంగా కష్టపడాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు కూడా పిల్లల యొక్క మానసిక ఆలోచనలను గమనించి వారి అభివృద్ధికి తోడ్పడాలని, మనం నివసించే పరిస్థితి, ప్రాంతాలు ఆడుకునే ఆట స్థలాలు, ప్రయాణించే మార్గాలు అన్నిచోట్ల ఆడపిల్లలు గౌరవంగా ఉండే విధంగా వాతావరణం కల్పించాలని కోరారు. మీకు వేరే ప్రణాళిక వేసుకుని ఉన్నత స్థాయి చేరుకోవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం హెడ్ మాస్టర్, పిల్లలు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు రబి పంట నమోదు తప్పనిసరి

### మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణపై సూచనలు

### మండల వ్యవసాయ అధికారి రమేష్



**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని రైతులు ఈ రబి 2025 సీజన్?లో సాగు చేసిన ప్రతి పంటకు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రమేష్ వివరించారు. శనివారం పార్నపల్లి గ్రామంలో జరుగుతున్న ఈ-పంట నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడారు. ప్రతి రైతు రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేసుకోవాలని ఆయన రైతులకు తెలిపారు. పంట నమోదు ఆధారంగానే రైతులకు పంట భీమా, పంట నష్ట పరిహారం, వడ్డీ లేని పంట రుణాలు తదితర ప్రభుత్వ పథకాల లబ్ధి అందుతుందని ఆయన స్పష్టం చేశారు. అనంతరం పార్నపల్లి గ్రామంలో రబి సీజన్?లో సాగు చేసిన మొక్కజొన్న పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు ప్రధాన సమస్యగా ఉందని, దీనిని నియంత్రించేందుకు రైతులు ముందస్తు చర్యలు తీసుకోవాలని రైతులకు సూచించారు. లోతు దుక్కులు చేయడం వల్ల భూమిలో ఉన్న ప్యూపాలు ఎండకు, పక్షుల బారిన పడి పురుగు ఉధృతి తగ్గుతుందని ఆయన తెలిపారు. అలాగే పొలంలో నాలుగు లింగాకర్షక బుట్టలు అమర్చాలని రైతులకు సూచించారు. విత్తన శుద్ధి కోసం సాయంత్రీనిలిప్రోల్ లేదా థయోమిథాక్సామ్ 6 మిల్లీలీటర్లు ఒక కిలో విత్తనానికి కలిపి శుద్ధి చేయడం ద్వారా పంటను 15 నుంచి 21 రోజులు వరకు కాపాడుకోవచ్చన్నారు.కత్తెర పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే ఇమ్మమేక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రాములు లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 0.4 మిల్లీలీటర్లు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని రైతులకు తెలిపారు. అలాగే 3జి గ్రాన్యూల్స్?ను మొక్క సూడులలో వేయడం ద్వారా పురుగును నివారించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో పార్నపల్లి రైతు సేవ కేంద్రం ఇన్‌చార్జి పవన్ కళ్యాణ్?తో పాటు పలువురు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జేష్టాది యేసు రత్నం (85) మృతి : రెడ్యం సంతాపం



**దువ్వూరు, వీఎన్‌పల్లె మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలం, గుడిపాడు గ్రామానికి చెందిన జేష్టాది యేసు రత్నం అనారోగ్యంతో మృతి చెందారు. వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యశీ వెంకటసుబ్బారెడ్డి శనివారం ఉదయం గుడిపాడు లోని వారి స్వగృహంలో జేష్టాది యేసు రత్నం మృతదేహంపై పూలమాల వేసి ప్రగాఢ సానుభూతిని,సంతాపాన్ని, వ్యక్తపరిచారు.వారి సోదరుడు జేష్టాది జయన్న, కుమారులు జేష్టాది సుబ్బరాయుడు,జేష్టాది చెన్నయ్య మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఓదార్చి,ధైర్యం చెప్పారు. చాలా ఏళ్లుగా మాకు సన్నిహితంగా ఉన్న ఏసురత్నం మంచి మనిషి అని ఆయన మరణించడం అత్యంత బాధాకరమని రెడ్యశీ ఆవేదన చెందారు.ఈ కార్యక్రమంలో దువ్వూరు సింగల్ విండో మాజీ అధ్యక్షుడు తుమ్మల మస్తాన్ రెడ్డి,వైఎస్సార్ సీపీ నేతలు జేష్టాది రాజు, శ్రీపతి ఓబులేసు, పందిటి ఓబులేసు, శ్రీపతి బుజ్జి,జేష్టాది లూకయ్య పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## రెడ్ల చెరువులో50 వేల చేప పిల్లలు విడుదల

### టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి జగన్మోహన్ రాజు



సుండుపల్లె మేజర్ న్యూస్ : చేపల పెంపకం ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ జగన్ మోహన్ రాజు తెలిపారు. శనివారం సుండుపల్లి మండల కేంద్రానికి సమీపంలోని రెడ్ల చెరువులో 50 వేల చేప పిల్లలను విడుదల చేసినట్లు తెలిపారు. సకాలంలో పుష్కలంగా వర్షాలు పడడంతో రైతులందరూ ఎంతో సుభిక్షంగా ఉన్నారని అన్నారు. రెడ్ల చెరువులో చేపలు వదలడం వలన మండలంలోని ప్రజలందరికీ తక్కువ ధరకు చేపలను అందజేయవచ్చు అన్నారు. చేపలు తినడం వలన ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. చేపలు పెంచి ఆర్థికంగా ముందడుగు వేయాలని పూజలు నిర్వహించారు. అనంతరం చేప పిల్లలను చెరువులోకి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రమేష్ నాయుడు, ఆర్గనైజింగ్ సెక్రటరీ శివరాం నాయుడు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు మంగిరి సురేష్ బాబు, క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ బాబు నాయుడు, తెలుగు యువత అధ్యక్షుడు సురేష్ నాయుడు, మాజీ మండల అధ్యక్షుడు శివకుమార్ నాయుడు, ఎల్వి రమణ, మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు అన్ని రంగాలలో ముందుండాలి



సుండుపల్లి మేజర్ న్యూస్ : బాలికలు అన్ని రంగాలలో ముందుండాలని రాయవరం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ శేఖర్ రెడ్డి పేర్కొన్నారు శనివారం రాయవరం ప్రభుత్వ ఆసుపత్రిపరిధి లోని కుడుంవాండ్ల పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో . జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ. బాలికలు విద్య, ఆరోగ్యం, పోషణ పై వివక్ష చూపారాదని. మహిళలు అన్ని రంగాలలో ముందున్నారని తెలిపారు పి ఎన్ డి టి 1994 యాక్ట్ ప్రకారం లింగ నిర్ధారణ చేయరాదని. లింగ నిర్ధారణ చేస్తే చేసిన వైద్యులు, ప్రోచ్ఛ హించినవారు. శిక్షర్హులు అన్నారు.అనంతరం బాలిక కల తో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ వీరనారాయణ, ప్రధానోపాధ్యాయులు అమృనాయక్, ఉపాధ్యాయులు ఏఎన్ఎం అనిత, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## జువారి లక్కీ డీప్ స్కీం విజేతలకు బహుమతులు పంపిణీ



కలికిరి మేజర్ న్యూస్: జువారి కంపెనీ మేనేజర్ తరుణ్ యాదవ్ ఆధ్వర్యంలో జై కిసాన్ లక్కీ డిప్ స్కీం లో విజేతలకు బహుమతులు పంపిణీ కార్యక్రమం కలికిరి సాయిరాం ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జువారి కంపెనీ జోనల్ మేనేజర్ అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై బహుమతులను ప్రధానం చేశారు. డిశంబర్ లో జువారి కంపెనీ జై కిసాన్ జంక్షన్ వారు దసరా, దీపావళి సందర్భంగా ఆంధ్ర, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లో జువారి కస్టమర్లకు లక్కీ డీప్ స్కీమ్ కూపన్లు అందజేసి బహుమతులు ప్రకటించారు. అందులో భాగంగా కలికిరి జై కిసాన్ పరిధిలోని రైతులకు 15 ప్రైజులు దక్కాయి. ఆ బహుమతులను విజేతలైన రైతులకు జోనల్ మేనేజర్ అనిల్ కుమార్ చేతులమీదుగా శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వారు చేసే వ్యవసాయంలో ఎల్లప్పుడూ తక్కువ ఖర్చులో ఎక్కువ రాబడి వచ్చే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని, జువారి కంపెనీ ఎల్లప్పుడూ నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు అందజేసి సరళమైన ధరలకు రైతులకు అందుబాటులో ఉంచి రైతు శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తుందని, ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఆయన బహుమతులను ప్రధానం చేశారు. మొదటి బహుమతిగా హోండా యాక్టివా కే. బర్నేపల్లికి చెందిన డేవిడ్ కుమార్ యాదవ్, 32 ఇంచీల స్మార్ట్ టీవీ ఎస్ అశోక్ కుమార్, మొబైల్ ఫోన్ కాటా సుబ్బారెడ్డి, ఇనయ తుల్లాకు మిక్సీ, వాడవాండ్ల పల్లికి చెందిన చలపతి, సుబ్రమణ్యం, యాదగిరి, సహదేవ, కిరణ్, ప్రవీణ్ కుమార్, గణేష్, వేణుగోపాల్ లకు గోడ వాచీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ శివప్రసాద్, కోఆర్డినేటర్ లోకేష్, జై కిసాన్ సిబ్బంది రామనారాయణ, పాల్గొన్నారు.

## నీట్ లో రాణించిన సుండుపల్లి విద్యార్థి




సుండుపల్లి మేజర్ న్యూస్ : మండల పరిధిలోని భాగం పల్లి పంచాయతీ కుంటల ముందర గంగిరెడ్డి పల్లెకు చెందిన బాల్రెడ్డి లక్ష్మీదేవి ల కుమారుడు సూర్యప్రకాశ్ రెడ్డి నీటి సూపర్ స్పెషాలిటీ క్రిటికల్ మెడిసిన్ గ్రూప్ లో ర్యాంకు 846 సాధించారని దీంతో వారి గ్రామంలో వారి తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి సంబరాలు జరుపుకున్నారు

## పరిసరాల పరిశుభ్రత మనందరి భాధ్యత : డిప్యూటి మండల అభివృద్ధి అధికారి జ్యోతీశ్వర్రాజు




వీరబల్లి మేజర్ న్యూస్ : వీరబల్లి మండలం పరిసరాల పరిశుభ్రత మనందరి భాధ్యతని డిప్యూటీ మండల అభివృద్ధి అధికారి జ్యోతీశ్వర్రాజు పేర్కొన్నారు. శనివారం నాడు వెలుగు కార్యాలయంలో జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల సమావేశాల్లో విధిగా పచ్చదనం పరిశుభ్రత పై చర్చించాలన్నారు. ప్రతి కుటుంబం పెరటితోటలు పెంచడం, పురుగు మందులులేని వ్యవసాయ పద్ధతులు అమలు చేయాలన్నారు. అందరూ మరుగుదొడ్లు వినియోగించాలని కోరారు. విరివిగా చెట్లను పెంచడం వల్ల ఆరోగ్య వాతావరణం ఉంటుందన్నారు. పరిశుభ్రత పై ర్యాలీ నిర్వహించి, మానవహారంలో ప్రతిజ్ఞ చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయం ఖాదర్ వలి, సీసీ లు నాగేంద్ర, సుధాకర్, గంగాధర్, విఓఏ లు,పంచాయతీ కార్యదర్శి మహేష్, హోసింగ్ ఏఈ వెంకటేష్, పాల్గొన్నారు.

## పుష్పాలతో డ్రైవర్లకు స్వాగతం



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా బద్వేలు డిపో మేనేజర్ నిరంజన్ డ్రైవర్లకు పుష్పాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కడపజిల్లా పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ లో డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా డ్రైవర్ల కు, కండక్టర్లకి పుష్పములు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఎన్నిబాధలున్నా,సమస్యలు ఉన్నా వాటన్నింటినీ పక్కనబెట్టి తనను నమ్ముకుని ప్రయాణం చేస్తు న్న ప్రయాణికుల భద్రత కోసం కళ్ళు ఆర్పకుండా వాహనాన్ని నడుపుతూ క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చే డ్రైవ రన్నకు చేతులు జోడించి పూజించాలన్నారు. తగుసూచనలు, సలహాలు తమ సందేశం ద్వారా తెలియజేస్తూ ప్రమాదాలు జరగకుండాతీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈకార్యక్రమంలో సుమారు 20 మంది ఆర్టీసీ ఉద్యోగులు,ఆర్టీసీ కంట్రోలర్ జమాల్ బాషా,డ్రైవర్ లు,కండక్టర్ లు పాల్గొన్నారు.

## వైసిపి నాయకుడు మృతికి ఎమ్మెల్యే సంతాపం



సుండుపల్లె మేజర్ న్యూస్ : వైసిపి ముఖ్య నాయకుడు మాజీ ఉపసర్పంచ్ సిరాజుద్దీన్ మృతదేహం వద్ద రాజంపేట శాసన సభ్యుడు ఆకే పాటి అమర్నాథ్ రెడ్డి నివాళులర్పించి సంతాపం తెలియజేశారు. శుక్రవారం సాయంత్రం మాజీ ఉపసర్పంచ్ వైసిపి నాయకుడు సిరాజుద్దీన్ 70 అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులు శనివారం మధ్యాహ్నం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వైసిపి నాయకులు ఎర్రపురెడ్డి అజయ్ రెడ్డి, మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి, మైనార్టీ నాయకుడు రహీం భాష ,జెడ్పిటిసి ఇస్మాయిల్, పోతిరెడ్డి అజయ్ రెడ్డి, బెల్లం సంజీవరెడ్డి, పలువురు వైసీపీ నాయకులు మైనార్టీ నాయకులు వైసిపి కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

## ఖాజీపేటలో ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం




**ఖాజీపేట, వీఎన్‌పల్లె మేజర్‌న్యూస్ :** ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఏ. ఇళయ రాణి ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేజీబీవీ జూనియర్ కళాశాల, హైస్కూల్ మరియు ఉర్దూ బాలికల హైస్కూల్?లలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.బాలికల ఆరోగ్యం, విద్య, హక్కులపై వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అవగాహన కల్పించారు. బాలికల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పౌష్టికాహారం తప్పనిసరిగా అందించాలని డాక్టర్ ఇళయ రాణి సూచించారు. అలాగే పాఠశాలలలో బాలికల చదువు మధ్యలో మానేయకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆరోగ్యశాఖ అధికారులు బాలికల హక్కుల పరిరక్షణపై ప్రతిజ్ఞ చేశారు. బాలికలు అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు సమాజం సహకరించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ. ఇళయ రాణి, కేజీబీవీ ప్రిన్సిపాల్ భార్గవి, ఉర్దూ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్ రెడ్డి, ఆరోగ్య విస్తరణ అధికారి బి. నాగభూషణం, పర్యవేక్షకులు కృష్ణప్రియ, సమగ్ర శిశు అభివృద్ధి సేవల పర్యవేక్షకులు, సహాయక నర్సులు లక్ష్మీదేవి, కీర్తి, ఆశ కార్యకర్తలు నూరజహాన్, కశిర్ధనమ్మ, వెంకట సులోచన, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## వెంకట సుబ్బన్న మృతికి రెడ్యం సంతాపం



మైదుకూరు మేజర్‌న్యూస్: మైదుకూరు పట్టణానికి చెందిన వైయస్సార్ సిపి ఎస్సీ, ఎస్టీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మైదుకూరు మున్సిపాలిటీకి రెండోసారి కౌన్సిలర్‌గా ఎన్నికైన మామిళ్ళ వెంకటసుబ్బన్న గ్యాస్ సిలిండర్ పేలి తీవ్రంగా గాయపడి, హైదరాబాదులో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు. రిమ్స్ లో పోస్ట్మార్టం అనంతరం మైదుకూరులోని వారి స్వగృహానికి తెచ్చారు. వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి మైదుకూరు పట్టణంలోని వారి స్వగృహంలో శనివారం వెంకటసుబ్బన్న మృతదేహంపై పూలమాలవేసి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తపరిచారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి, ధైర్యం చెప్పారు. గత 15 సంవత్సరాలుగా నాకు సన్నిహితంగా ఉన్న మంచి మనిషి, అందరిని ఆప్యాయంగా పలకరించే వెంకటసుబ్బన్న మరణాన్ని తాను జీర్ణించుకోలేక పోతున్నానని రెడ్యశీ ఆందోళన చెందారు.

## హెల్మెట్ ధరించండి - సురక్షితంగా ప్రయాణించండి



కురబలకోట,మేజర్ న్యూస్ : హెల్మెట్ ధరించి సురక్షితంగా ప్రయాణించాలని వాహనదారులకు ముదివేడు ఏస్.ఐ మధురామచంద్రుడు సూచించారు.శనివారం అంగళ్లులో ఆయన ప్రజలను సమావేశపరిచి ఆయన మాట్లాడుతూ హెల్మెట్ అనేది తలమీద మోసే బరువు కాదని,అది మీ కుటుంబంపై పెట్టుకున్న కొండంత బాధ్యత అని ఆయన తెలియజేశారు.జరిమానా నుంచి తప్పించుకోవడానికి కాకుండా ప్రాణ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని ఆయన తెలిపారు.జాతీయ రహదారులపై వేగవంతమైన ప్రయాణం మంచిది కాదని ఆయన తెలియజేశారు.మీ మీద మీ తల్లితండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకొని ఇంటిదగ్గర ఎదురుచూస్తూ ఉంటారని వారిని దృష్టిలో పెట్టుకొని మీరు జాగ్రత్తగా వెళ్లాలని ఆయన సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ఎన్నో ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోగొట్టుకొని తల్లితండ్రులను అనాథలు చేస్తున్నారని ఆయన తెలిపారు.అతివేగం,అజాగ్రత్త వాహనం నడిపే సమయంలో అస్సలు ఉండరాదన్నారు.డ్రైవింగ్ చేస్తూ ఫోన్ వాడడం వలన మెదడు స్పందన మందగిస్తుందిని,అత్యవసరం అయితే బండి పక్కన పెట్టి మాట్లాడాలని హెచ్చరించారు.హెల్మెట్,సీటుబెల్ట్ కేవలం పోలీసుల కోసం కాదు మీ ప్రాణాలకోసం అని గుర్తుంచుకోవాలని తెలియజేశారు.

## లైన్ సోయింగ్ విధానంతో రైతులకు అధిక లాభాలు



గాలివీడు, మేజర్ న్యూస్; లైన్ సొయింగ్ విధానంలో వరి నాటకం ద్వారా రైతులు అధిక లాభాలు ఘడించవచ్చని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పేర్కొన్నారు.మండలంలోని గోరాన్ చెరువు గ్రామంలో యూనిట్ ఇంచార్జ్ స్వాతి స్వంత పొలంలో వరి (ఆర్ ఎన్ ఆర్ 15048) రకం పంటను లైన్ సోయింగ్ పద్ధతిలో సాగుచేశారు.బీజామృతంతో నారుశుద్ధి చేసి,కొసలు తుంచి తూర్పు--పడమర దిశలలో లైన్లు తీయించారు.ఈ విధానం ద్వారా విత్తనం, భూమి ద్వారా వచ్చే తెగుళ్లు తగ్గుతాయని, దోమపోటు, పాము పోటు నివారించవచ్చని రైతులు తెలిపారు.గాలి,వెలుతురు సమృద్ధిగా లభించడంతో పంట ఆరోగ్యంగా పెరిగి, గంటలు బాగా కట్టి పిలకలు ఎక్కువగా వస్తాయని అన్నారు.మొత్తంగా లైన్ సోయింగ్ విధానంతో కనీసం 50 శాతం వరకు దిగుబడి పెరిగే అవకాశం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మోడల్ మేకర్ రామయ్య, యూనిట్ ఇంచార్జ్ స్వాతి,ఐసీఆర్ పీ లు నాగేశ్వరమ్మ,గంగాదేవి, పరమేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## గిద్దలూరు నుండి భాకరాపేట వరకు రైలుమార్గం ఏర్పాటు చేయాలి

### మాజీ ఆప్కాస్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా గిద్దలూరు నుండి కడప జిల్లా భాకరాపేట వరకు నూతన రైలు మార్గాన్ని నిర్మించాలని మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్, వైసిపి స్టేట్ డాక్టర్స్ వింగ్ సెక్రటరీ డాక్టర్ కళ్యాణ్ పేర్కొన్నారు?. ఈ రైలు మార్గం ద్వారా పోరుమామిళ్ల, బద్వేల్, సిద్దవటం పరిసర ప్రాంత ప్రజలకు ఉపయోగం పడడమే కాకుండా అభివృద్ధికి దోహద పడుతుంది అన్నారు. అలాగే విజయవాడ నుండి తిరుపతి కి చేరుకోవాలంటే ఈ మార్గం ప్రత్యామ్నాయం గా ఉంటుంది అన్నారు. సరుకు రవాణాకి కూడా ఈ మార్గం ఎంతో ఉపయోగం అవుతుంది అన్నారు. చాలా సంవత్సరాల నుండి కేవలం సర్వేకి పరిమితం అయిన ఈ ప్రాజెక్ట్ ను ముందుకు తీసుకొని వెళ్లాలని కూటమి కూటమి కోరారు. ఈ ప్రాంతాలలో రైలు మార్గం ఏర్పడితే ఎన్నో సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న ప్రజల ఆకాంక్ష నెరవేరుతుందన్నారు.

## బోలా శంకర్ సేవా సమితి ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ : రైల్వే కోడూరు బోల శంకర్ సేవా సమితి ద్వార చింతం నగర్ కు చందినా నిరుపేద అయిన అసత్యమ్మ అన్నే మహిళకు రంగనాయకులపేటకు చెందిన వాస వీణాకుమారి తన భర్త జ్ఞాన పాకార్ధంగా తనవంతు ఒక్క కుటుంబమునకు సహాయము అందించిన ఆమె గొప్పమనసుకు ధాన్యవాదములు తెలియ చేస్తున్న బోలా శంకర్ సేవా సమితి అలగే ఈరోజు నిత్యవాసర సరుకులు బియ్యము పంపిని కార్యక్రమములో పాలగొన్న సాయ్టీశ్వరమ్మ వృద్ధాశ్రమం నిర్వా కురాలు పుష్పలత మేడమ్ మాట్లాడుతు యంతో మంది నిరూపేధాలకు అండగ నీలిచిన ఈబోలా శంకర్ సేవా సమితి వారికి ధన్యవాదాలు తెలియచేస్తు నావంతు సహాయ సహకారలు ఆంధిస్తాను అన్నీ తెలియ చేసిన పుష్పలత మేడంకి మా భోలా శంకర్ సేవా సమితి తరుపన ధాన్యవాదములు తెలియ చేస్తున్నము. ఈ కార్యక్రమ్ లో పాల్గొనవారు భోళా శంకర్ సేవా సమితి అధ్యక్షుడు మందల నాగేంద్ర , మరియు చెన్నం శెట్టి రమేష్ బాబు, వాసబాబు, తన్నీరు ఆంజనేయులు ,యనమల రత్తయ్య, భూంపల్లి నాగరాజ, చింతకాయల నరసింహులు, ఎన్.కుమార్ పెనుకొండ సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## వారహి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్స్.. విజేతలకు బహుమతులు




పెనగలూరు మేజర్ న్యూస్ : పెనగలూరులో ఘనంగా ముగిసిన వారహి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్స్.. విజేతలకు బహుమతులు అందించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మరియు యువ నేత ముక్కా సాయి వికాస్ రెడ్డి గెలుపు ఓటములు సహజం.. క్రీడాకారులకు మంచి సందేశం అందించిన అరవ శ్రీధర్ మరియు ముక్కా సాయి వికాస్ రెడ్డి పెనగాలూరు మండలం జడ్.పి.హెచ్ స్కూల్ గ్రౌండ్ నందు నిర్వహించిన వారహి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఆదివారం ఉత్సాహంగా జరిగింది. ఈ ఫైనల్ పోటీలో మనీ లెవన్స్ సాతుపల్లి జట్టు విజేతగా నిలవగా, సింగనమాల గ్రామానికి చెందిన మధు లెవన్స్ రన్నరప్?గా నిలిచింది. ఈ సందర్భంగా విజేతలకు, రన్నరప్ జట్లకు కప్పులను లిప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ మరియు టిడిపి యువ నాయకుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి అందజేశారు. అరవ శ్రీధర్ మాట్లాడుతూలి, "క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యతను పెంపొందిస్తాయి. గ్రామీణ స్థాయిలో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని" పేర్కొన్నారు.ముక్కా సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ యువతను సరైన దిశలో నడిపించే శక్తి క్రీడలకు ఉంది. గ్రామాల్లో ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహించడం వల్ల ఆరోగ్యం, ఐక్యత రెండూ బలపడతాయి.అని అన్నారు.ఈ టోర్నమెంట్?ను విజయవంతంగా నిర్వహించిన సభ్యులు యర్రంశెట్టి హరి బాబు రాయల్, కోడిదల సాయి కుమార్ ఆర్గనైజర్స్:గొబ్బూరు హరి, సచిన్,వెంకట్ ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తాతం శెట్టి నాగేంద్ర గారు, స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటగాళ్లను ప్రోత్సహించారు.

## కలసపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛ ఆంధ్రా స్వర్ణాంధ్ర

కలసపాడు: మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్రా స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వ హిస్తున్నామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్. సీ శైలజ, డాక్టర్ సాయితేజ తెలిపారు. ఈ కార్య క్రమంలో బాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిసరాలు శుభ్రం చేసి, పిచ్చి మొక్కలు తొలగించి ప్లాస్టిక్ కవర్లు, బాటిల్స్ తొలగించి చెట్లునాటి పరిసరాలు శుబ్రంగా ఉంచుకోవటం మంచిదని వారు తెలిపారు. దీని వల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అత్యంత పరిశుభ్రంగా ఉండటంతో పాటు అంటు వ్యాధులు రాకుండా, దోమల బెడద లేకుండా చేయవచ్చని అప్పుడే స్వచ్ఛంధ్రా స్వర్ణాంధ్ర సాధిస్తాం అని పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రామతీర్థం యం. ఎల్. హెచ్. పీ.లు, ఏఎన్ఎంలు, ఆశ కార్య కర్తలు, పాల్గొన్నారు.

## పరిశుభ్రతకు పెద్దపీట-మున్సిపల్ కమిషనర్ శేష ఫణి



ఎర్రగుంట్ల మేజర్ న్యూస్ : మున్సిపల్ పరిధిలో పచ్చదనం, పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని మున్సిపల్ కమిషనర్ శేష ఫణి అన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో జీరో గ్యాప్ సానిటేషన్ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చదనం పరిశుభ్రత తో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చు అన్నారు. ఆధునిక సాంకేతికత కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా చేపట్టిన పలు కార్యక్రమాలు విజయవంతమయ్యాయని పేర్కొన్నారు. ప్రజలందరూ పరిశుభ్రత పై అవగాహన కలిగి ఉండి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. పారిశుద్ధ కార్మికులకు ప్రాధాన్యతనిస్తూ వారికి పిపిఈ చెట్లు పంపిణీ చేయడంతో పాటు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు, వ్యాక్సినేషన్ పూర్తి చేశామన్నారు. ప్రజలకు మ్యాన్యువల్ స్కావేజింగ్ పై అవగాహన కల్పించామన్నారు. మురికివాడలో మార్కెట్ ప్రాంతాలలో ప్రవర్తన మార్పు కోసం ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్, ఎన్విరాన్మెంట్ సెక్రటరీలో మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉల్లాసంగా సాగిన ఆలిండియా సీనియర్ సిటిజన్స్ టూర్

### - ప్రముఖ పుణ్యక్షేత్రాల సందర్శనపై హర్షం
### - రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ వెల్లడి



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : ఉత్తరాఖండ్ రాష్ట్రం,షెహజర్ హోమ్ ఫారంలో 2026 జనవరి 20,21 తేదీలలో జరిగిన సీనియర్ సిటిజన్స్ జాతీయ సమావేశము సురేష్ పాల్లే మరియు మహారాజ్ కృష్ణ రెయినా ఆధ్వర్యములో ఘనంగా నిర్వహించబడింది.ఈ సమావేశానికి తరలివచ్చిన వివిధ రాష్ట్రాల డెలీగెట్స్ విహరయాత్రకు హరిద్వార్ నుండి సతకుండ్,కనకల్ మందిర్,పవన్ దామ్,వైష్ణవి దేవి మందిర్,భారత్ మాతా మందిర్,రామ్ మందిర్,చండి దేవి మందిర్,మానస మందిరాలకు రోప్ వేలో డాక్టర్ ఎన్.మునిగోపాల కృష్ణ,ధనలక్ష్మి,సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎపి సెక్రటరీ జనరల్ రామచంద్రరావు,లక్ష్మి తదితరులు పుణ్యక్షేత్రాలు దర్శించుకోవడం జరిగిందని మునిగోపాలకృష్ణ తెలిపారు.శుక్రవారం హరిద్వార్ నుండి రుషికేశ్ లోని లక్ష్మీనారాయణ మందిర్,శాంత కుండ్ పుణ్య స్థలము,అఖండ జ్యోతి,భగీరథినది,గంగానది మొదలగు ప్రదేశాలు దర్శించు కోవడం జరిగిందని పేర్కొన్నారు.ఋషి కేష్ నందు భారతీయ సీనియర్ సిటి జన్స్ మరియు యుఎస్ఏ సీనియర్ సిటిజన్స్ కలసి ఆహ్లాదకరమైన వాతావరణంలో పరస్పరం మాట్లాడుకోవడం జరిగిందన్నారు.గంగానది,భగీ రథిలో చల్లటినీళ్లతో స్నానము చేయడం జరిగిందని తెలిపారు.తెలంగాణా నుండి రామచంద్రయ్య,ఆల్ ఇండియా ఆర్గనైసింగ్ కార్యదర్శి,రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ కూడ ఆధ్యాత్మిక వాతావరణంలో పుణ్యక్షేత్రాలు దర్శించుకున్నామని వివరించారు.రాత్రులందు 5 డిగ్రీలు చలి,పగలు 10 డిగ్రీల ఉష్ణోగ్రతల నడుమ సీనియర్ సిటీజన్స్ స్వెట్టర్లు,క్యాప్స్,రూముల్లో హీటర్స్,హాట్ వాటర్ ఎలక్ట్రిక్ జార్స్ ను ఉపయోగించుకుని హరి ద్వార్,షెహజర్ హోమ్ ఫార్ పర్యటన ముగిసిందని తెలిపారు.

# క్రీడల ద్వారా పోటీతత్వం పెంపొందుతుంది.

## ఏఎస్పీ మనోజ్ రాం నాథ్ హెగ్డే



నందలూరు మేజర్ న్యూస్: స్మషర్ గ్రూప్ అధ్వర్యంలో ఓపెన్ టూ అల్ షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ను రాజంపేట ఏఎస్పీ మనోజ్ రాం నాథ్ హెగ్డే ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు అనేవి విద్యార్థులకు పోటీతత్వం నేరిస్తాయని అన్నారు. ఈ పోటీలో పాల్గొనే క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి కనపరచాలని అన్నారు. గెలుపు ఓటములు అనేవి సాధారణం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందలూరు ఎస్.ఐ మల్లికార్జున రెడ్డి, ఎస్. ఐ శ్రీధర్ , రైల్వే రిటైర్డ్ డాక్టర్ జయ భాస్కర్ రావు, మెంటార్స్ రవిప్రకాష్, మూర్తి, మరియు ఆర్గనైజర్ లు మోహన్, అఖిల్, హిరెందర్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక..!



బద్వేల్ మేజర్ న్యూస్ : బద్వేల్ పట్టణానికి చెందినశ్రీకృష్ణ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు అబాకస్ మరియు వేదిక్ మ్యాథ్స్ పోటీలలో పాఠశాల విద్యార్థులు చిన్మయిా రెడ్డి, ఆర్.నవీన్, జిల్లా జోనల్ స్థాయిలలో విజయం సాధించి నేడు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ సుజాత శనివారం ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సుజాత మాట్లాడుతూ...తమ పాఠశాలలో అకాడమిక్ విద్యతోపాటు ప్రస్తుత పోటీ యుగానికి తగ్గట్లుగా విశ్వం ఎడ్యుటెక్ ద్వారా అబాకస్ నందు శిక్షణ ఇస్తూ విద్యార్థులలో గణిత వేగాన్ని పెంచడం, వారిలో విద్యా నైపుణ్యాలు అభివృద్ధి చేయడం తమ విద్యా సంస్థ ప్రధాన ధ్యేయమన్నారు. ఈ విజయానికి కారణమైన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు.

# స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి సమన్వయకర్త రితీష్ రెడ్డి..!



బద్వేల్ మేజర్న్యూస్ : బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని పోరుమామిళ్ల రోడ్డులో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈరోజు 'స్వచ్ఛ భారత్' కార్యక్రమాన్ని నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ రితీష్ కుమార్ రెడ్డి, ఆర్డీవో చంద్రమోహన్ గారు మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి గారు నిర్వహించాము. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అనే ఉద్దేశంతో, ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రం చేయడం జరిగింది. అలాగే నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం , పబ్లిక్ టాయిలెట్స్ విసిట్ చేయడం జరిగింది అలాగే, ఆర్డీవో కార్యాలయంలో ప్రజల సమస్యలు పలు అంశాలపై ఆర్డిఓ చంద్రమోహన్ గారితో చర్చించడం జరిగింది, ఆర్టీసీ డిఎం, అర్బన్ సీఐ శ్రీ లింగప్ప గారితో గారితో కూడా ట్రాఫిక్ సమస్యలపై మాట్లాడడం జరిగిందిఈ కార్యక్రమంలో, ఎక్సైజ్ సిఐ సీతారామరెడ్డి, బద్వేల్ మున్సిపల్ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి బద్వేల్ మండల పార్టీ అధ్యక్షులు బసిరెడ్డి రవి కుమార్ రెడ్డి , బిగ్ బాస్, జహంగీర్,ఎం.ఎ భాష , కెవి సుబ్బా, జగదీశ్వర్ రెడ్డి, సింగరయ్య, వంకెల శ్రీను మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొని పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ప్రతి ఒక్కరూ తమ వంతుగా పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చి, ఆరోగ్యకరమైన బద్వేల్ నిర్మాణానికి సహకరించాలని కోరుకుంటున్నాను.

# క్రై సహకారం,పోర్డ్ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం

## - సిగ్నేచర్ క్యాంపెయిన్ ప్రారంభించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా - 30 వరకు అవగాహన కార్యక్రమాలు జిల్లా లలితమ్మ వెల్లడి




మదనపల్లె,మేజర్ న్యూస్ : క్రై సహకారంతో పోర్డ్ సంస్థ ఆధ్వర్యంలో నేషనల్ గర్ల్ చైల్డ్ డే ని జనవరి 22 నుంచి 30 తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ తెలిపారు.శనివారం మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషాచే ఆడపిల్లల ఎడ్యుకేషనుపైన కమిట్మెంట్ తీసుకుంటూ సిగ్నేచర్ క్యాంపెయిన్ ను ప్రారంభించారు.అలాగే గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్ నందు నేషనల్ గర్ల్,చైల్డ్ ప్రోగ్రాం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన డిసిపిఓ వినోద్ కుమార్ మాట్లాడుతూ ఆడ పిల్లలకు చిన్నవయసులో పెళ్లిళ్లు చేయకూడదన్నారు.ఆడపిల్లలకు 18 సంవత్సరాలు పూర్తయ్యేలోపు పెళ్లిళ్లు చేస్తే నేరమని,ఆడపిల్లకు సంబంధించి హెల్ప్ లైన్ పై అవగాహన కల్పించారు.పోర్డ్ సంస్థ డైరెక్టర్ పోర్డ్ లలితమ్మ మాట్లాడుతూ బాలికలు ఉజ్వల భవిష్యత్తు విద్యతోనే సాధ్యమన్నారు.బాలికల భద్రత,విద్య,ఆహారం,గౌరవం పొందినప్పుడు దేశం అభివృద్ధి చెందుతుందన్నారు.ముఖ్యంగా బాలికలు హక్కులపై అవగాహన కలిగి ఉండాలని,లింగ వివక్షతను రూపుమాపి శిశు హత్యలను జరగకుండా చుడాలన్నారు.బాలికల విద్యా అభివృద్ధిని ప్రోత్సహించడం,పోర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 30వ తేదీ వరకు మదనపల్లెలో 10 స్లమ్స్,పెద్దమండ్యంలో 25 గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు.ఇందులో తల్లిదండ్రులకు అవగాహన,గ్రామసభలు,విద్యార్థులు గ్రామస్తులచే ప్రతిజ్ఞ,సంతకాలు సేకరణ చేయడం జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,ప్రజా ప్రతినిధులతోపాటు మోటి వేషన్ స్పీకర్ రామ్మూర్తి,లాక్మీ డైరెక్టర్ సౌజన్య,గర్ల్స్ హైస్కూల్ శంకర్,ఉపాధ్యాయులు,ఫోర్డ్ సంస్థ సిబ్బంది సుభాషిని,నిర్మల,జలజ,స్వర్ణ,జయలక్ష్మి,అల్తాఫ్,నరసింహులు పాల్గొన్నారు.

# సంపూర్ణ పరిశుభ్రతే స్వర్ణాంధ్ర లక్ష్యం : ప్రిన్సిపాల్ డాక్టర్ శామ్యూల్ డేవిడ్ రాజ్




పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశానుసారం శనివారం పోరుమామిళ్ల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కో ఆర్డినేటర్ డాక్టర్ బోయిళ్ళ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో, ప్రిన్సిపాల్ డాక్టర్ శామ్యూల్ డేవిడ్ రాజ్ అధ్యక్షతన 'జీరో-గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర ప్రోగ్రాం' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగసముద్రం సచివాలయం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ప్రియాంక హాజరై విద్యార్థులకు మరియు కళాశాల సిబ్బందికి వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యంపట్ల శ్రద్ధ, సమాజ పరిశుభ్రత పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యత కలిగి ఉండాలన్నారు. తాము ఉన్న ప్రదేశాలను ఎప్పటికప్పుడు శుభ్రపరచుకుంటూ గ్రామాలలో మురుగునీరు లేకుండా చూసుకోవాలని, అలాగే వ్యర్థ పదార్థాలు ఉన్నచోట బ్లీచింగ్ పౌడర్ ఉపయోగించాలని, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని వర్షిత అందరితోనూ స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రకాశ్ రావు, అధ్యాపకులు డాక్టర్ సులోచన, డాక్టర్ శ్రీధర మూర్తి, డాక్టర్ సబిత, డాక్టర్ మల్లిఖార్జున, పర్వీన్, యంబడి ఈశ్వరయ్య ఇతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు16 వ జాతీయ ఓటర్ దినోత్సవ కార్యక్రమంలో అధికారులు పాల్గొనాలి..!

## ఆర్డిఓ చంద్రమోహన్..

బద్వేల్ మేజర్ న్యూస్ : బద్వేల్ పట్టణంలో నేడు జరగబోయే 16వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా, ఓటర్ నమోదు అధికారి, బద్వేల్ మరియు రాజశ్రీ రెవిన్యూ డివిజనల్ అధికారి, బద్వేల్ వారి ఆధ్వర్యంలో ఉదయం 9.00 గంటలకు జిల్లా పరిషత్ హై స్కూల్, బాయ్స్, బద్వేల్ నుండి బద్వేల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల తహసిల్దార్లు అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన ఉన్నత అధికారులు మరియు బూతు లెవెల్ అధికారులతో కలిసి నాలుగు రోడ్ల కూడలి మీదుగా బద్వేల్ ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించబడుతుంది మరల తిరిగి నాలుగు రోడ్ల కూడలి నందు 16వ జాతీయ ఓటు దినోత్సవం థీమ్ ని ఆవిష్కరణ జరిపిన తరువాత రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం, బద్వేల్ నందు తదుపరి కార్యక్రమం నిర్వహించబడుతుంది అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.



# పెద్ద గోపవరంలో జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమం..!




గోపవరం మేజర్ న్యూస్ : బద్వేల్ నియోజకవర్గ పరిధిలో నిగోపవరం మండలం గోపవరం గ్రామపంచాయతీ పెద్ద గోపవరం గ్రామం నందు శాఖ ప్రోగ్రాంలో భాగంగా ఓడిఎఫ్ ప్లస్ వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత మరియు జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమాలు జరగ జరిపించడం అయినది ఈ కార్యక్రమాలన్నీ పంచాయితీ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎస్ విజయకుమార్ గారి అధ్యక్షతన గౌరవ ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు ప్రజలు సచివాలయ సిబ్బంది గ్రామంలోని లైన్ డిపార్ట్మెంట్ అధికారులందరూ హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయడమైనది

# శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఇంటిని వెంటనే పునరుద్ధరించాలి



**పోరుమామిళ్ల, వీఎన్పల్లె** మేజర్ న్యూస్ : బ్రహ్మంగారిమఠం నందు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి నివసించిన గృహము గత సంవత్సరం అధిక వర్షాలతో పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడం జరిగిందని, గతంలో ప్రభుత్వ అధికారులు వచ్చి చూసి పునః నిర్మాణం చేస్తామని చెప్పి వెళ్లారని, కానీ ఇంతవరకు ప్రారంభించ లేదని మాజీ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. ప్రతిరోజు వేలాది మంది భక్తులు వచ్చి స్వామి జీవ సమాధిని దర్శనం చేసుకున్న తర్వాత బ్రహ్మంగారు నివసించిన గృహాన్ని బయటి నుంచే చూడడం జరుగుతుందని లోపలికి అనుమతి లేదని గేటుకు బీగాలు వేయడం జరిగిందని ఇంతకుముందు భక్తులు వచ్చి బ్రహ్మంగారు స్వయంగా నిర్మించిన గృహాన్ని సందర్శించే వారిని ఇప్పుడు బయటి నుంచే చూడడం జరుగుతున్నదని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కలియుగ ప్రత్యక్ష దైవం కాలజ్ఞాన సృష్టికర్త ప్రపంచ వ్యాప్తంగా జరిగేవి జరగబోయేవి వందల సంవత్సరాలకు ముందే కాలజ్ఞానం రాసిన మహావ్యక్తి అని కొనియాడారు. దేశవ్యాప్తంగా కోట్లాదిమంది భక్తులు స్వామి వారికి ఉన్నారని, స్వామి వారి మహిమలు గురించి ఇంకా బాగా ప్రచారంలోకి తీసుకురావాలని ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని టూరిజం హబ్ గా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

## శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో అన్నమయ్య కీర్తన కాలక్షేపం



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: స్థానిక అగస్త్యేశ్వర ఆలయంలో ఆలయ ఈవో సహాయ కమిషనర్ జే.వెంకటసుబ్బయ్య, ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో జరుగుతున్న హరికథ సప్తాహంలో భాగంగా చివరి రోజు దేవస్థానము వారి ఆధ్వర్యంలో శ్రీ అన్నమాచార్య కళాపీఠం వరంగల్ జిల్లా కోమటిపల్లి వాస్తవ్యులు, భక్తి ప్రచారకులు, భగవద్భక్తికి తరుగని అన్నమయ్య, ఆల్ ఇండియా రేడియో గాయకులు ఎస్.వి. రామ భట్టర్ భాగవతార్ చే యడవల్లి రమణయ్య భాగవతర్ వారి సహకారంతోశ్రీ అన్నమయ్య కీర్తన కాలక్షేపం ఘనంగా నిర్వహించారు.

## వేంపల్లెలో సుబ్రమణ్యేశ్వర స్వామి షష్ఠి పూజలు



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక గాండ్లవీధిలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి దేవాలయంలో భక్తుల సహకారంతో స్వామివారికి షష్ఠి ఉత్సవాలతో పాటు ఆలయ 36వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించినట్లు వంశపారంపర్య అర్చకుడు శేషగిరిరావు వెల్లడించారు. శనివారం అర్చకుడు శేషగిరిరావు నేతృత్వంలో స్వామి అమ్మవార్లకు అభిషేకం, మంత్రపుష్పం, నైవేద్యం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వెండి కవచం, ప్రత్యేకంగా తెప్పించిన పూలమాలలతో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అలాగే ఆలయంలో వెలసిన సరస్వతీ పూజ,గణపతి పూజ, నవ గ్రహ పూజ, నాగులుకు తదితర విశేష పూజలు చేశారు. షష్ఠి పురస్కరించుకుని ఉత్సవమూర్తిలైన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అమ్మవార్లను నెమలి వాహనంపై కొలువుతీర్చి వేంపల్లె పట్టణ పురవీధుల్లో విహరింపచేస్తూ భక్తులను కటాంక్షించారు. మంగళ వాయిద్యాలతో కోలాటం తదితర కార్యక్రమాల నడుమ అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధి సింగనమల సాంబశివుడు, వేంపల్లె ఇంచార్జ్ మాజీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, తుమ్మల వెంకట రమణ, లోమడ తిరుమల రెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ బాలికల దినోత్సవం

### ఐసిడిఎస్ సూపర్వైజర్లు వై.సుబ్బమ్మ, నాగేశ్వరి



**కమలాపురం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని బాలికల గురుకుల పాఠశాలలో కమలాపురం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్లు వై,సుబ్బమ్మ, నాగేశ్వరి మాట్లాడుతూ బాలికల హక్కులు, భద్రత,రక్షణ చట్టాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు.బాలికలు చదువుతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుని అన్ని రంగాల్లో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, మరియు డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల టీచర్స్, విద్యార్థినులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో మండల అభివృద్ధికి సహకరించండి

### డీకేటి భూములను భూ కబ్జా దారుల నుండి స్వాధీనం చేసుకోవాలి.
### మలకత్వ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి - ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్లలోని స్త్రీ శక్తి భవనంలో మండల ఉపాధ్యక్షులు సీఎం భాష అధ్యక్షతన శనివారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి , బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధ హాజరై మండల అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మండల అభివృద్ధిపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు సమిష్టిగా పనిచేసి పోరుమామిళ్ల మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు. గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో పోరుమామిళ్ల మండలంలోని పులివీడు వద్ద మినీ మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటికే 70 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన 30 శాతం పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని మార్కెట్ యార్డ్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు . రైతులకు ఇన్పుట్ విత్తనాలు, స్టోరేజ్ రూములు, కోల్డ్ స్టోరేజ్ వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. బద్వేల్?లో ఉన్న పెద్ద రైతు బజారుకు ఏమాత్రం తీసిపోని విధంగా పోరుమామిళ్ల మినీ మార్కెట్ యార్డ్?ను అభివృద్ధి చేయాలని, ఈ మార్కెట్ యార్డ్ నాలుగు మండలాల రైతులకు ఉపయోగపడేలా ఉండాలని తెలిపారు. అలాగే రంగసముద్రం పంచాయతీలోని జగనన్న కాలనీకి వెళ్లే రహదారి నిర్మాణాన్ని కొంతమంది వ్యక్తులు అడ్డుకున్నారని, ప్రజల అవసరాల కోసం చేపడుతున్న అభివృద్ధి పనులను అడ్డుకోవడం సరికాదని పేర్కొంటూ ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఎలాంటి ఆటంకాలు లేకుండా రోడ్డు నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ ను కోరారు. అలాగే ఏప్రిల్ నెలతో గ్రామ పంచాయతీ సర్పంచుల పదవీకాలం ముగియనున్న సందర్భంగా ముందస్తుగా నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో మండలంలోని గ్రామ సర్పంచులందరినీ సన్మానించి శాలువాలు, జ్ఞాపికలను ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే లు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ



గ్రామపంచాయతీల అభివృద్ధి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతోనే సాధ్యమని, ప్రభుత్వాల సహకారం లేకపోతే రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల అభివృద్ధి కష్టమని స్పష్టం చేశారు. కొంతమంది అధికారులు అధికారంలో ఉన్న ప్రభుత్వానికే పరిమితమై పనిచేయడం వల్ల సర్పంచ్ స్థాయి ప్రజాప్రతినిధులకు విలువ తగ్గుతోందని ఆవేదన వ్యక్తం చేస్తూ, మండల స్థాయి ప్రజాప్రతినిధులను గౌరవించే విధంగా అధికారులు వ్యవహరించాలని సూచించారు. గ్రామ స్థాయిలో పనిచేసే అధికారులు ప్రజలు సంతృప్తి చెందేలా సేవలందించి మంచి పేరు సంపాదించుకోవాలని హితవు పలుకుతూ, రెవెన్యూ భూములు వ్యక్తుల ఆధీనంలో కాకుండా ప్రభుత్వ అధికారుల ఆధీనంలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని, మండల ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలను ఆన్?లైన్ విధానం ద్వారా సులభంగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు 2 చెన్ను రాజశేఖర్, సర్పంచులు, ఎంపిటీసీలు, ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి, తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, మరియు ఆయా శాఖలకు సంబంధించిన మండల అధికారులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సంకల్పానికి కట్టుబడి ఉంటాం

**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర సంకల్పానికి కట్టుబడి ఉంటామని శనివారం మండల స్థాయి అధికారులు ప్రతిజ్ఞ చేయించారు మండల కేంద్రమైన రాజుపాళెంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు ఎంపీడీవో రామనాథరెడ్డి తహశీల్దార్ మనోహర్ రెడ్డి ఎంఈఓలు ప్రసాద్ రామస్వామి రెడ్డి డిప్యూటీ ఎంపీడీవో షాకీర్ అలీ ఖాన్ ఏఎస? సిద్దయ్య తదితర అధికారులు మానవహారంగా నిలబడి స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే కాకుండా సంపూర్ణ పారిశుధ్యం కోసం బహిరంగ మలమూత్ర విసర్జనను నిషేధించాలన్నారు గృహ సామూహిక మరుగుదొడ్లు ఉపయోగించే విధంగా చూడాలని అధికారులు అవగాహన కల్పించారు పదవ తరగతి విద్యార్థులకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా స్టడీ అవర్స్ పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులకు సూచించారు ప్రభుత్వ పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ముందుకు వెళ్లేందుకు ప్రత్యేకకృషి చేయాలన్నారు ఈ




కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ రెవిన్యూ ఇన్ స్పెక్టర్ హుస్సేన్ రెడ్డి గ్రామ రెవెన్యూ అధికారి కృష్ణమూర్తి అంగన్ వాడి కార్యకర్తలుగ్రీన్ అంబాసిడర్లు సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు

# నేటి నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

### అంకురార్పణతో మొదలైన ఉత్సవాలు

**పులివెందుల, మేజర్‌న్యూస్:** స్థానిక పులివెందులలో వెలసిన శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటరమణ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు 24వ తేదీ శనివారం సాయంత్రం నుంచి అట్టహాసంగా మొదలయ్యాయి. ఈ ఉత్సవాలు జనవరి 24వ తేదీ శనివారం నుంచి ఫిబ్రవరి 4వ తేదీ బుధవారం వరకు జరగనున్నాయి. శనివారం సాయంత్రం అంకురార్పణ మరియు సేనాధిపతి ఉత్సవంతో మొదలైన ఉత్సవాలలో 25వ తేదీ ఆదివారం ఉదయం ధ్వజారోహణ కార్యక్రమం, సాయంత్రం ఊంజల సేవ మరియు పెద్ద శేష వాహనంపై స్వామివారి ఊరేగింపు, 26వ తేదీ సోమవారం ఉదయం చిన్న శేశ వాహనంపై గ్రామోత్సవం సాయంత్రం హంస వాహన అలంకారం, 27వ తేదీ మంగళవారం సింహ వాహనంపై ఊరేగింపు మరియు సాయంత్రం ఊంజల సేవ, ముత్యపు పందిరి వాహన గ్రామోత్సవం, 28వ తేదీ బుధవారం ఉదయం కల్పవృక్ష వాహన గ్రామోత్సవము మరియు సాయంత్రం సర్వభూపాల వాహన గ్రామోత్సవము, 29వ తేదీ గురువారం పల్లకిలో మోహిని ఉత్సవం మరియు సాయంత్రం శ్రీవారి గరుడ వాహన సేవ, 30వ తేదీ శుక్రవారం ఉదయం హనుమంత వాహన గ్రామోత్సవం మరియు సాయంత్రం గజవాహన గ్రామోత్సవం, 31వ తేదీ శనివారం సూర్యప్రభ మరియు చంద్రప్రభ వాహనం గ్రామోత్సవాలు, ఫిబ్రవరి నెల ఒకటో తేదీ ఉదయం రథోత్సవ కార్యక్రమం మరియు సాయంత్రం అస్వవాహన గ్రామోత్సవం, 2వ తేదీ సోమవారం స్నపన తిరుమంజనం మరియు



చక్రస్నానం, సాయంత్రం పూర్ణాహుతి మరియు ధ్వజ అవరోహణ కార్యక్రమం, 3వ తేదీ మంగళవారం అద్దాల మండపంలో ఏకాంత సేవ, 4వ తేదీ బుధవారం శ్రీవారి కల్యాణోత్సవం కార్యక్రమాలు జరుపబడును. ఈ కార్యక్రమాలన్నీ ఆలయ ప్రధాన అర్చకులు వరదాచార్యులు ఆధ్వర్యంలో జరుగుతాయని ఆలయ కమిటీ తెలిపింది. కావున ప్రజలంతా భక్తిశ్రద్ధలతో భగవంతుని ప్రార్థించి ఆయన కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# విశ్వం ఇంజనీరింగ్ విద్యార్థులు పారిశ్రామిక సందర్శన




**కురబలకోట,మేజర్‌న్యూస్:** అంగళ్లు వద్ద గల విశ్వం ఇంజినీరింగ్ కాలేజ్, మదనపల్లెకు చెందిన మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.సతీష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రెండో సంవత్సరం మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు ఇంటెక్స్ - 2026ను సందర్శించారు. ఈ పరిశ్రమల సందర్శన ద్వారా విద్యార్థులకు ఆధునిక తయారీ సాంకేతికతలు, సీ.ఎన్.సీ యంత్రాలు,ఆటోమేషన్,రోబోటిక్స్,అడిటివ్ మాన్యుఫ్యాక్చరింగ్ మరియు స్మార్ట్ మాన్యుఫ్యాక్చరింగ్ పరిష్కారాలపై ప్రాయోగిక అవగాహన కల్పించడం లక్ష్యంగా నిర్వహించబడింది. ఇంటెక్స్ - 2026లో విద్యార్థులు పరిశ్రమ నిపుణులతో ప్రత్యక్షంగా పరస్పర చర్యలు చేపట్టి,అత్యాధునిక యంత్రాలను వీక్షించారు.దీని ద్వారా సిద్ధాంత జ్ఞానం మరియు వాస్తవ పరిశ్రమ అనుభవం మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించగలిగారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు ప్రోత్సాహం అందించిన విభాగాధిపతి డాక్టర్ ఎస్.రీహానా,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి మరియు ఛైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డిలకు కళాశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.మొత్తంగా ఇంటెక్స్ - 2026 సందర్శన విద్యార్థులకు జ్ఞానవర్ధకంగా,స్మరణీయంగా నిలిచి,వారి వృత్తిపరమైన అభివృద్ధికి దోహదపడిందని నిర్వాహకులు తెలిపారు.

# రహదారి భద్రత అవగాహన చేపట్టిన ఎస్ఐ శ్రీకాంత్




**ప్రొద్దుటూరు టౌన్, మేజర్‌న్యూస్ :** వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు 37 వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల నేపథ్యంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రొద్దుటూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనదారులకు, పాఠశాలల విద్యార్థులకు ఎస్ఐ శ్రీకాంత్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా వాహనదారులకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, అలా చేస్తే వారి తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇది ప్రాణాలను కాపాడుతుందని వివరించారు. వేగంగా, అతిగా లోడ్ చేసి వాహనాలు నడపడం ప్రమాదకరమని, దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమని, డ్రంకెన్ డ్రైవ్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రోడ్డు భద్రతపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణాలు చేయాలని కోరారు.

# పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత

## ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా స్పష్టం

## వివేకానంద పాఠశాల వద్ద త్రాగునీటి బోరు ప్రారంభం



**మదనపల్లె, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు. శనివారం ఉదయం నీరుగట్టువారిపల్లె 33వ వార్డు పరిధిలో వివేకానంద మునిసిపల్ పాఠశాల వద్ద ఇటీవల వేసిన త్రాగునీటి బోరును వార్డ్ ఇంచార్జ్ రామిశెట్టి కృష్ణ (కమలామ్రి)తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జహా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశను తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. అదే స్ఫూర్తితో మదనపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం వార్డ్ ఇంచార్జ్ రామిశెట్టి కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ నిధులతో ఇటీవల వేసిన తాగునీటి బోరులో పుష్కలంగా నీరుపడ్డాయని,దీంతో నేడు ప్రజల అభిమాన నాయకుడు ఎమ్మెల్యేచే ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. బోరులో నీరు పుష్కలంగా పడడం ద్వారా పాఠశాల విద్యార్థులకు నీటి కష్టాలు తీరుతాయన్నారు. ప్రజాసమస్యల పరిష్కారానికి అలుపెరుగని కృషి చేస్తున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా సారధ్యంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమీల,మెప్మా అధికారి మధుసూదన్ రెడ్డి,మోడెం సిద్ధప్ప,ఏఎంసి వైస్ చైర్మన్ రామిశెట్టి ఆంజనేయులు,రామిశెట్టి నీలకంఠ,రాగినేని రఘుపతి నాయుడు,కొరముట్ల నాగరాజు,బండి పవన్ కుమార్,రామిశెట్టి రెడ్డి కేశవ,బాలమాలి శేఖర్,మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి






చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్: స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా చింతకొమ్మదిన్నె మండలం 17వ వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి మున్సిపల్ కమిషనర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వార్డులో చేపట్టనున్న డ్రైనేజీ కాలువ పనులను అధికారికంగా ప్రారంభించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, పరిశుభ్రతతో పాటు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన ద్వారా ప్రజలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ద

డ్రైనేజీ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపల్ అధికారులు, టీడీపీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం వేడుకలు







**మైదుకూరు, మేజర్‌న్యూస్:** మైదుకూరు మండలం వీజీూ గురుకుల బాలికల విద్యాలయం వనిపెంట నందు అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగేపాటి వెంకటరమణయ్య పాల్గొని బాలికను ఉద్దేశించి మాట్లాడడం బాల్య వివాహాలను ఎదిరించి చదువుల్లో రాణించి విద్య ఉద్యోగ వ్యాపార, రాజకీయ రంగాల్లో పురుషులతో పాటు స్త్రీలు కూడా అన్ని రంగాల్లో రాణించినప్పుడే సమానత్వం దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నేటి సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో ప్రతిభ కనబరిచిన బాలికలకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు జయభారత్ రెడ్డి, ప్రముఖ మెజీషియన్ యడవల్లి హరేరామ్, సమరత సేవా ఫౌండేషన్ డివిజన్ ధర్మ ప్రచారఖ్ దేవి శెట్టి సుబ్రహ్మణ్యం, సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఇమ్మడిశెట్టి సతీష్ బాబు, వాగ్దాదం శివశంకర్ పాల్గొన్నారు.